లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 194, పేజీలు : 10+4 వెల : 6.50



లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం
గోపాలపట్నం • ఒంగోలు • నరసారావుపేట
హైదరాబాద్






**నాణ్యత సర్టిఫికెట్ :** షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ:** E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటి వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసి:** వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, నగదుగా, బంగారు నగలుగా అయితే 85% బైబ్యాక్.


**అంతులేని, అద్భుతమైన, ఆశ్చర్యమైన కలెక్షన్స్!**

డైమండ్ నెక్లెస్, డైమండ్ చోకర్స్, డైమండ్ గాజులు, డైమండ్ బ్రేస్‌లెట్, డైమండ్ జుమ్కీలు మరియు డ్రాప్స్, డైమండ్ ఉంగరాలు, డైమండ్ వంకీలు మరియు వడ్డాణం, డైమండ్ జడలు, డైమండ్ పెళ్లి సెట్స్.. మరెన్నో!

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

| ప్రస్తుతం మార్కెట్‌లో వజ్రాభరణాల వాస్తవాలు | లలితా వారి భరోసా & నిబద్ధత |
| --- | --- |
| షోరూం వాళ్లే సొంతంగా తయారు చేసే ఇన్-హౌస్ క్వాలిటీ సర్టిఫికెట్‌ను ఇవ్వడం. | అంతర్జాతీయస్థాయిలో ధ్రువీకరించిన అథెంటిసిటీ సర్టిఫికెట్ ఇవ్వడం. |
| నాణ్యతలో రాజీపడటం. | VVS క్లారిటీ వజ్రాలు. |
| G-H అనే తక్కువ గ్రేడ్ విక్రయించడం. | E-F అనే ఉన్నతమైన నాణ్యత గల గ్రేడ్. |
| మేకింగ్ ఛార్జీలు, వేస్టేజ్ ఛార్జీల పేర్లతో రెండు రెట్ల భారాన్ని మోపడం. | V.A. ఛార్జీలు మాత్రమే. (మార్కెట్‌లో కంటే అతి తక్కువ) |

6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్, సోమాజిగూడ, హైదరాబాద్, ఫోన్: 91333 23016.


డబ్బు చాలా విలువైనది.. వృథా చేయకండి!
మార్కెట్‌లోనే అతి తక్కువ తరుగుకు బంగారు నగలు కొనండి. 1% అధికంగా ఇచ్చినా.. గ్రాముకు రూ.50 వృథా అవుతుంది!
2.99 % V.A. MC 3D
2.99 % V.A. MC Flat
2.99 % V.A. MC V Cut
2.99 % V.A. Punjabi Kada
2.99 % తరుగు (V.A.)
CHAINS
Thaali Saradu 2.99 % V.A.
MC V Chain 2.99 % V.A.
Hollow Rope 2.99 % V.A.
Delhi 2.99 % V.A.
BRACELET 2.99 % V.A. Delhi
5.99 % V.A. CNC Kada
5.99 % V.A. Jaguar Kada
6.99 % V.A. MC Half Round
CHAINS
Hollow Square Rope 3.99 %
Kerala S Leaf 5.99 %
Kerala Design 5.99 %
Gundu 5.99 %
Anjali 5.99 %
Gopi Anjali 5.99 %
Tendulkar Chain & Bracelet 6.99 %
CB Ball Basha 7.99 %
Black Beads 7.99 %
MOPE CHAINS
MC Casting Mope 6.99 %
MC Casting Mope 6.99 %
MC Casting Mope 6.99 %
MC R KT Ball Mope 6.99 %
Saradu Karur Kodi Casting Mope 9.99 %
Saradu Karur Kodi Casting Mope 9.99 %
MC Chain Temple Mope 9.99 %
6.99 % V.A. Half Round
6.99 % V.A. Half Round Enamel
6.99 % Bombay Half Round
6.99 % Tukuda
6.99 % Tukuda
6.99 % Vijaya
7.99 % Calcutta
7.99 % Calcutta Single
6.99 %
6.99 %
6.99 %
6.99 %
6.99 %
6.99 %
6.99 %
7.99 %
7.99 %
7.99 %
7.99 %
7.99 % Black Beads
7.99 % Black Beads
7.99 %
7.99 %
7.99 %
7.99 %
7.99 %
7.99 % Calcutta Vanki
7.99 % Calcutta Drops
8.99 %
8.99 % Casting
8.99 % Casting Finger Ring
8.99 % Casting Finger Ring
8.99 % Casting Pendant
8.99 % Casting Pendant
8.99 % Casting Pendant
8.99 % Casting Pendant
8.99 % Casting Pendant
8.99 % Casting Pendant
8.99 % VADDANAM
8.99 % VADDANAM
8.99 % VADDANAM
8.99 % Casting Drops
8.99 % Casting Drops
BRACELET
Lotus 6.99 %
Hollow 6.99 %
Cartier 8.99 %
8.99 %
8.99 % Casting Drops
8.99 % Casting Drops
8.99 % Casting Finger Ring
8.99 % Casting Finger Ring
BRACELET
8.99 %
8.99 %
8.99 %
9.99 %
ఇది మా షోరూంలోని నగల శ్రేణిలో ఓ చిన్న భాగం మాత్రమే! మా వద్ద ఉన్న అన్ని రకాల నగలు ఇదేవిధంగా, మార్కెట్‌లోనే తక్కువ తరుగుకు లభిస్తుంది!
11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
బంగారం ధర పెరిగినా, తగ్గినా ఆదాయం మీకే!
ఏ నగ అయినా కానీ 100% తరుగు లేదు
ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50% బోనస్ కలదు
చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 రూ.2500 / రూ.5000 / రూ.10000
11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!
100% V.A. లేదు!
5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!
పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
Lalithaa
లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
www.lalithaajewellery.com
హైదరాబాద్: సోమాజిగూడ- 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా,
సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.
దిల్‌సుఖ్‌నగర్- అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్,
1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.
కూకట్‌పల్లి- 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం.
ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.
BIS 916 హాల్‌మార్క్ లక్షలాది డిజైన్లు!



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-8-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 194, పేజీలు : 10+4 వెల : 6.50


ప్రధాని పదవిపై ఆసక్తి లేదు: బీహార్ సిఎం 5లో

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య

# ఎంసెట్ ఫలితాలు

## ఇంజినీరింగ్‌లో 80%, అగ్రికల్చర్, ఫార్మసీలో 88.34%, ఈసెట్‌లో 90.69 శాతం ఉత్తీర్ణత




శుక్రవారం హైదరాబాద్‌లో ఎంసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి సబిత, విద్యాశాఖాధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎంసెట్-2022 ఫలితాలతోపాటు.. ఈ సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఎంసెట్ మొదటి ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి సాధించగా 2 నుంచి 8 వరకు ఏపీ విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో టాప్-5 ర్యాంకులను తెలంగాణ విద్యార్థులే సొంతం చేసుకున్నారు. ఎంసెట్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీలో అర్హత గత ఏడాది కంటే తగ్గింది. ఈసెట్ ఫలితాల్లోనూ గత ఏడాది కంటే ఈ ఏడాది అర్హత శాతం తగ్గింది. గత ఏడాది ఇంజనీరింగ్‌లో 82.08 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 80.41 శాతం అర్హత సాధించారు. అగ్రికల్చర్ ఫార్మసీలో గతఏడాది 92.48 శాతం అర్హత సాధించగా.. ఈఏడాది 88.34శాతం అర్హత సాధించారు. ఇక ఈసెట్‌లో అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది దరఖాస్తులు తగ్గాయి.. అలాగే అర్హత శాతం కూడా తగ్గింది. గత ఏడాది 95.16 శాతం అర్హత సాధించగా.. ఈ ఏడాది 90.69 శాతం అర్హత సాధించారు.

ఎంసెట్, ఈసెట్-2022 ఫలితాలను విద్యా శాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం జేఎన్‌టీయూ క్యాంపస్‌లో విడుదల చేశారు. త్వరలో కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. అయితే ఫలితాలను విడుదల చేసిన అనంతరం సాయంత్రమే ఈ నెల 21 నుంచి ఎంసెట్ కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎంసెట్ అడ్మిషన్ల కన్వీనర్ అయిన నవీన్ మిట్టల్ షెడ్యూల్‌ను జారీ చేశారు. ఎంసెట్, ఈసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి, ఎంసెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ గోవర్ధన్, ఈసెట్-2022 కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి, జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్ పాల్గొన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఎంసెట్ పరీక్షలను వర్షాలు కురుస్తున్న సమయంలో నిర్వహించినప్పటికీ అధికారులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నిర్వహించారని తెలిపారు. వర్షాల నేపథ్యంలో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను వాయిదా వేసుకొని తరువాత నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించిన అధికారులకు, సహకరించిన వివిధ శాఖలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎంసెట్-2022 పరీక్షలను తెలంగాణతోపాటూ ఆంధ్రప్రదేశ్‌లోనూ నిర్వహించినట్టు మంత్రి తెలిపారు.

ఎంసెట్ పరీక్షలను రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ 23 జోన్లను ఎంపిక చేసినట్టు చెప్పారు. ఇంజనీరింగ్ పరీక్షను 108 కేంద్రాల్లో.. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షను 88 కేంద్రాల్లో నిర్వహించినట్టు మంత్రి మీడియాకు తెలిపారు. ఎంసెట్ ఫలితాల్లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు.. అలాగే అర్హత సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు మంచి కోర్సులను ఎంపిక చేసుకొని మంచి భవిష్యత్‌ను పొందాలని ఆకాంక్షించారు.

ఎంసెట్‌తోపాటు.. ఈ సెట్ కౌన్సెలింగ్‌కు ≫6




శుక్రవారం ఢిల్లీలో పోలీసులు స్వాధీనం చేసుకున్న తూటాలు

# ఢిల్లీలో ఉగ్ర కలకలం

## 2వేలకు పైగా తూటాలు లభ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** స్వాతంత్ర్య దినోత్సవం సమయంలో భారీ విధ్వంసానికి ఉగ్రవాదులు చేసిన కుట్రను ఢిల్లీ పోలీసులు భగ్నం చేశారు. ఢిల్లీలో ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా రవాణా చేస్తోన్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి పెద్ద ఎత్తున తాటాలను స్వాధీనం చేసుకున్నారు. పంద్రాగస్టు వేళ ఉగ్రవాదులు జరగొచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికల మేరకు దేశ రాజధాని ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. నగరవ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఆనంద్ విహార్ ప్రాంతంలో సోదాలు చేపడుతుండగా కొందరు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో విచారణ జరిపి పోలీసులు ఆరుగుర్ని అరెస్టు చేశారు. నిందితులు ఆయుధాల స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి 2వేల తూటాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇటీవల ఢిల్లీలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదిని పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.

**ప్రజలకు కేంద్రం హెచ్చరికలు**

భారతదేశ 75 స్వాతంత్ర్యదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. దేశంలోని ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని కేంద్ర ప్రభుత్వ 'హర్ ఘర్ తిరంగ' కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల్లో జాతీయ జెండాలను ప్రజలకు పంపిణీ చేస్తుంది. మరో మూడు రోజుల్లో ≫6

# కొన్ని బంధాలు చాలా ప్రత్యేకం

## - మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు12:** రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రమారావు రాఖీ పండుగను పురస్కరించుకొని... ప్రత్యేకమైన ఫోటోలను షేర్ చేశారు. కొన్ని బంధాలు చాలా ప్రత్యేకమైనవి అని అంటూ కెటిఆర్ క్యాప్షన్ ఇచ్చారు. చిన్నప్పుడు తన సోదరి కవితతో కలిసి దిగిన ఫోటోను షేర్ చేశారు. ఆ ఫోటోతో పాటు ఆయన కుమారుడు హిమాన్షు,కూతురు అలేఖ్య కలిసి రాఖీ పండుగ సందర్భంగా దిగిన ఒకప్పటి ఫోటోను కెటిఆర్ ట్వీట్ చేశారు. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే కెటిఆర్... సందర్భానుసారంగా ట్వీట్లు, ఫోటోలు షేర్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# ప్రగతిభవన్‌లో రాఖీ వేడుకలు



సిఎం కెసిఆర్‌కు రాఖీకడుతున్న సోదరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఆగస్టు12:** రక్షా బంధన్ వేడుకలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు గారి అధికారిక నివాసంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. రాఖీ పండుగ సందర్భంగా ప్రేమ అప్యాయతలు, సహోదర భావాలు వెల్లి విరిసాయి. సోదరీమణుల రాకతో సిఎం నివాసంలో సందడి నెలకొంది. ఇంటికి వచ్చిన తమ ఆడబిడ్డలను సిఎం కెసిఆర్ సతీమణి శోభమ్మ సాదరంగా, సంప్రదాయ పద్ధతిలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు వారి అక్కలు లలితమ్మ, లక్ష్మమ్మ, జయమ్మ,చెల్లెలు వినోదమ్మ రాఖీలు కట్టి రక్షా బంధన్ వేడుకలు జరుపుకున్నారు. రాఖీ పండుగ సందర్భంగా తనకు రాఖీలు కట్టిన అక్కలకు సిఎం కెసిఆర్ పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. తమ సోదరున్ని నిండు మనసుతో ఆశీర్వదించారు.అదే సందర్భంలో సిఎం కెసిఆర్ మనుమడు మనుమరాలు రక్షా బంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. తన అన్న హిమాన్షుకు చెల్లె అలేఖ్య రాఖీ కట్టింది.ఈ సందర్భంగా తమ మనుమడు మనుమరాలును నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ≫6

# మోడీకి తగ్గని ప్రజాదరణ

## ఎన్నికలు జరిగితే ఎన్‌డిఎకే అధికారం

### ఇండియా టుడే సీ ఓటర్ సర్వే



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రధానిమోడీ ఆధ్వర్యంలోని బిజెపి ఎన్‌డిఎ మిత్రపక్షాలు మొత్తం సీట్లు సాధిస్తాయని సర్వేలు చెపుతున్నాయి. తాజాగా ఓ సర్వేలో దేశవ్యాప్తంగా ప్రజల నాడిని పసిగట్టి జరిపిన సర్వేలో ప్రధానిగా జనం మోడీకే పట్టం కట్టారని తేలింది. ఈ విషయంలోఇతర పార్టీల నాయకులకు అందనంత ఎత్తులోమోడీ ఉన్నారు. ఇండియాటుడే మ్యాగ్‌జైన్ సి ఓటర్‌తో కలిసి నిర్వహించిన సర్వేలో ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్‌డిఎ కూటమికి 286 సీట్లు వస్తాయని తేల్చింది. ఎన్‌డిఎనుంచి నితీష్‌కుమార్‌పార్టీ జెడియు వైదొలగడంతో గతంలో అంచనావేసిన 307 సీట్లకంటే 21స్థానాలు తగ్గుతాయని వెల్లడించింది.

ప్రస్తుతం బిజెపి కూటమికి లోక్‌సభలో 303 మంది సభ్యుల మెజార్టీ ఉంది. ది మూడ్ ఆఫ్‌ది నేషన్ పేరుతో ఫిబ్రవరి ఆగస్టుమధ్య నిర్వహించిన సర్వేలో 1,22,016 మంది పాల్గొన్నారు. అయితే ఈసర్వేలో ఎక్కువభాగం ఎన్‌డియే నుంచి జెడియు బయటకు వెళ్లకముందు నిర్వహించారు. బీహార్ సిఎం నితీశ్ కుమార్ మంగళవారం ఎన్డీయేనుంచి బయటకు వచ్చి ఆర్జెడీ కాంగ్రెస్‌లతో కూడిన మహాకూటమి 2.0లో భాగస్వామిగా చేరారు. ఎనిమిదేళ్లకుపైగా అధికారంలో ఉన్నా అధిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గత వేసవిలో కొవిడ్ 19 రెండోదశలో విమర్శలు ఎదుర్కొన్న ప్రధాని మోడీకి ఇప్పటిక ఈప్రజాదరణ చెక్కుచెదరలేదు. వ్యక్తిగతంగా తన రాజకీయ ప్రత్యర్థులకంటే పైనే ఉన్నారు. తదుపరి ప్రధానిగా సుమారు 53శాతం మంది మోడీని కోరుతుండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి తొమ్మిదిశాతం, ఢిల్లీసిఎం కేజ్రీవాల్‌కు ఏడుశాతంమంది మద్దతు తెలిపారు. అయితే ప్రతిపక్షంగా కాంగ్రెస్ పనితీరుపై 49శాతంమంది సంతృప్తి వ్యక్తంచేయగా 34శాతం మంది అధ్వాన్నంగా ఉందని తెలిపారు. అయితే కాంగ్రెస్‌కు రాహుల్‌గాంధీ నాయకత్వం వహించాలని 23 శాతంమంది కోరుకున్నట్లు సిఓటర్‌సర్వేలో తేలింది.

ఇక తెలంగాణ విషయానికివస్తే ఇపుడు ఎన్నికలు జరిగితే బిజెపి పుంజుకుంటుందని సి ఓటర్‌సర్వే తేల్చింది. అధికార టిఆర్ఎస్‌కు ఎనిమిదిస్థానాలు,కాంగ్రెస్‌కు మూడుస్థానాలు లభించవచ్చని తేల్చింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే దేశంలో గత సార్వత్రిక ఎన్నికల్లో 52స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ ఇపుడు 146 సీట్లవరకూ గెలిచే అవకాశాలున్నాయని సి ఓటర్ సర్వే 2019కంటే ఈసారి కొన్ని సీట్లు తగ్గవచ్చని అంచనావేసింది. కిందటిసారి వైఎస్సార్సీకి ఏపిలో 22ఎంపి స్థానాలువచ్చాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలుజరిగితే 18సీట్లు మాత్రమే వస్తాయని, వైఎస్సార్సీ ఖాతాలోని ఆ నాలుగుస్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని వెల్లడించింది. అదే సమయంలో వైసిపికి 127 అసెంబ్లీస్థానాలు వస్తాయని సర్వే తెలిపింది. గత ఎన్నికల్లో వైఎస్సార్సీకి 151 అసెంబ్లీస్థానాలు దక్కినసంగతి తెలిసిందే.

### గాలేరు నగరి నుంచి హంద్రీ నీవాకు

# నీటి తరలింపుపై అభ్యంతరం


## 'కృష్ణా' బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం మరో 2 లేఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు12:** కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారంనాడు మరో రెండు లేఖలు రాసింది. గాలేరు నగరి నుంచి హంద్రీ నీవాకు నీటిని తరలించేందుకు ఎత్తిపోతలు చేపట్టడంపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. కెఆర్ఎంబీ, అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా పనులు చేయడం తగదనిపేర్కొంటూ కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. రెండు ప్రాజెక్టులకు అనుమతుల్లేవని, వాటి విస్తరణ పనులకు అనుమతి తగదని లేఖలో పేర్కొన్నారు. ఎత్తిపోతలకు పర్యావరణ అనుమతులు ≫6

# తగ్గిన ఖరీఫ్ సాగు

## వరి పంటలో వెనకబడ్డ 17 రాష్ట్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రస్తుత ఖరీఫ్ సీజనులో దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ వరి సాగు విస్తీర్ణం 13 శాతం తగ్గింది. జూన్ నెలలో రుతువపనాల వైఫల్యంతోపాటు, దేశంలోని చాలా ప్రాంతాల్లో జూలై నెలలో ముందుకు సాగకపోవడమే వరిసాగు విస్తీర్ణం తగ్గడానికి కారణమని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ భావిస్తోంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో జూలైనెల చివరి నాటికి వరి నాట్లు పూర్తయినప్పటికీ గత ఏడాదితో పోల్చి చూస్తే ప్రస్తుత ఖరీఫ్ సీజనులో వరి సాగు విస్తీర్ణం 13.27 శాతం తక్కువగా ఉంది. జూన్ నెలలో ప్రారంభమై అక్టోబర్ నెలలో ముగిసే ఖరీఫ్ సీజనులో పండించే ప్రధాన ఆహార ధాన్యాలలో వరి ఒకటిగా ఉంది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఇప్పటి వరకూ దాదాపు 23.15 మిలియన్ హెక్టర్ల విస్తీర్ణంలో వరి సాగు జరిగింది. గత ≫6



# కరోనా సమాచారం

| |
|---|
| **ప్రపంచంలో** |
| మొత్తం బాధితులు 59.35 కోట్లు |
| మరణాలు-64.49 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 16,561 |
| మరణాలు - 49 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 476 |
| మృతులు -0 |




# ఆర్టీసీకి డీజిల్ భారం

## రోజుకు రూ. కోటి నష్టం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ప్రతీ ఏటా పెరిగిపోతున్న డీజిల్ ధరలు టీఎస్ ఆర్టీసీకి పెనుభారంగా మారుతున్నాయి. ఇప్పటికే నష్టాల్లో ఉన్న సంస్థను చక్కదిద్దేందుకు అధికారులు అన్ని ప్రయత్నాలు చేస్తుంటే పెరుగుతున్న క్రూడాయిల్ ధరలతో బల్క్ యూజర్లపై మరింత అదనపు భారం పడుతోంది. దీంతో తెలంగాణ ఆర్టీసీపైనా అదనపు భారం పడింది. ఇటీవలి కాలంలో డీజిల్ ధర ఏకంగా లీటర్‌కు రూ.25 పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరలు 40 శాతం పెరగడంతో బల్క్ యూజర్లకు ఇచ్చే ఇంధనం ధరలను కూడా పెంచేశారు. దీంతో బల్క్ యూజర్ల జాబితాలోఉన్న ఆర్టీసీపై కూడా మోయలేని భారం పడుతోంది. టీఎస్ ఆర్టీసీ నేరుగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలనుంచి డీజిల్ కొనుగోలు చేస్తుండటంతో బయట మార్కెట్‌తో పోల్చితే రూ.7.38కు ఆర్టీసీ బంక్‌లో డీజిల్ అందుబాటులో ఉంటుంది. కాగా, టీఎస్ ఆర్టీసి బస్సులు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ రోజు 33 లక్షల కిలోమీటర్లు ≫6

## 16న రాష్ట్ర వ్యాప్తంగా

# జాతీయ గీతాలాపన



శుక్రవారం గోల్కొండ కోటలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎస్ సోమేష్ కుమార్ తదితరులు

### కలెక్టర్లు, ఎస్పీలు, కమిషనర్లు సమన్వయంతో కార్యాచరణ

### గోల్కొండ కోటలో పంద్రాగస్టు ఏర్పాట్లపై సిఎస్ పరిశీలన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు12:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలు-తెలంగాణ రాష్ట్రం వేడుకలలో భాగంగా,సామూహిక జాతీయ గీతం ఆలాపన(జాతీయ గీతాన్ని సాముహికంగా ఆలపించడం) కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా (మంగళవారం) నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారంనాడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలు,స్థానిక మున్సిపల్ వార్డులు, ముఖ్యమైన ప్రధాన జంక్షన్లు,ట్రాఫిక్ జంక్షన్లు,పాఠశాలలు,కళాశాలలు,అంగన్‌వాడీ కేంద్రాలు,జైళ్లు, కార్యాలయాలు,మార్కెట్ స్థలాలు, గుర్తించిన ఇతర ప్రదేశాలలో 16వ తేదీన ఉదయం 11-30 గంటలకు సామూహిక జాతీయ గీతాన్ని ఆలపించాలని ఆయన పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్లు,జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు, పోలీస్ కమిషనర్లు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. సంబంధిత గ్రామ పంచాయతీలలో,స్థానిక మున్సిపల్‌వార్డులు,ట్రాఫిక్ జంక్షన్లలో సామూహిక గానం కోసం ప్రజలు గుమిగూడే ప్రదేశాలను గుర్తించి తగుఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆయాప్రదేశాలలో నోడల్ అధికారులను నియ ≫6

## ప్రపంచంలో 59.36 కోట్లకు చేరిన వైరస్ కేసులు 5లో



### మునుగోడు

# ప్రచారానికి వెళ్లను

## ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 12 ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్‌లో మునుగోడు ఉపఎన్నిక నేతల మధ్య వేడిపుట్టిస్తుంది. నేతల మధ్య మాటల యుద్ధాలు తారాస్థాయికి చేరుకోగా, ఆశావాహుల అలకలు, బుజ్జగించడాల మధ్య ఉపఎన్నిక తలనొప్పిగా మారుతుంది. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి సంచల వ్యాఖ్యలుచేశారు. ఉప ఎన్నికకు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. పిలవని పేరంటానికి తానువెళ్లనని స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక గురించి నాతో ఎవరూ మాట్లాడలేదన్నారు. దాని గురించి నాకు తెలియదన్నారు. చుండూరు సభలో ఓ పిల్లాడితో తిట్టించారన్నారు. మమ్మల్ని అవమాన పరిచిన వారు క్షమాపణ చెప్పాలన్నారు. తిట్టిన వారిని సస్పెండ్ చేయాలన్నారు. నన్ను అవమానించిన తరువాత నెనెలా వెళ్తానంటూ ప్రశ్నించారు. సొంత పార్టీ నాయకులతోనే ఇష్టం వచ్చినట్లుగా తిట్టించారన్నారు. తాను క్షోభించేలా వ్యక్తిగతంగా దూషించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను దాదాపు 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ ≫6

వార్త

ఒప్పు చేదుగానే ఉంటుంది,
కానీ దాని ఫలితం మాత్రం మధురంగా
ఉంటుంది.

-రూసో

# పశుప్రవృత్తికి పగ్గాలెప్పుడు?

భారతదేశం వంటి సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజనీయులైన మహిళల ప్రాణ,మాన,ధన రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తించలేక పోతున్నారు. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించాం. కానీ మహిళల అభ్యున్నతి, సంక్షేమమే తమ ధ్యేయమని, మరోపక్క ఎప్పటికప్పుడు ప్రకటనల మీద ప్రకటనలు చేస్తూనేఉంటారు. రానురాను మహిళల రక్షణ విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అంతకు రెట్టింపు స్థాయిలో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు,సంధ్యలు పెరిగేకొద్దీ,విజ్ఞానం ఆర్జించే కొద్దీ, మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సంస్కారం, సభ్యతలు మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి.కరోనా కాలంలో ఏకంగా గృహహింసలు నాలుగింతలు పెరిగినట్లు అనేక సర్వేలు వెల్లడించాయి. ఎందరో మహిళలు బయటకు చెప్పుకోలేక అటు పోలీసుస్టేషన్ గడపఎక్కలేక, తమలో తాము కృంగిపోయి, ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు అన్నీఇన్నీకావు. కుల,మత,వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొక పక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు, కులవ్యవస్థలపై ఉన్న భ్రమతో నేటికీ కన్నతల్లిదండ్రులే హత్యలకు పాల్పడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ శివారులో తన కుమార్తె తమను ఎదిరించి కులాంతర వివాహం చేసుకున్నందుకు ఆ తండ్రి విచక్షణ మరిచి గొంతుకోసి హత్య చేశాడు. ఏడునెలల గర్భవతి అని తెలిసినా ఇవన్నీ విస్మరించి ఆనాటి పగతో విచక్షణ మరిచి రాక్షసుడిగా మారి గొంతు తెగకోసి నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. మొన్న మంగళవారం ప్రేమించలేదని అక్కసుతో నల్గొండ పట్టణ శివారులో ఒక యువతిపై ప్రేమోన్మాది దాడి చేసి విచక్షణారహితంగా కత్తితో పొడిచాడు. దాదాపు పది కత్తిపోట్లకు గురైన ఆ యువతి చావుబతుకుల మధ్య ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. ఇలా ఒకటి,రెండు కాదు. నిత్యం ఎక్కడో ఒక దగ్గర ఈ హత్యలపరంపర కొనసాగుతూనే ఉంది. ఇక ప్రేమ వివాహాలు చేస్తున్నమోసాలు అన్నీఇన్నీకావు. కొన్ని సందర్భాల్లో మోసపోయిన యువతులు మోసం చేసిన వారి ఇంటి ముందు ధర్నాలు, నిరాహార దీక్షలు చేసిన సంఘటనలు కోకొల్లలు.రానురాను ఇవి మితిమీరిపోతున్నాయి.భారతదేశం మహిళలకు ప్రమాదకరమైన దేశంగా మారిందని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ మూడేళ్ల క్రితం జరిపిన సర్వేలో తేల్చిచెప్పింది. పద్ధెనిమిది, ఇరవై తొమ్మిదేళ్ల వయసులో ఉన్న యువతుల్లో ఒకటిన్నర శాతం లైంగిక హింసకు గురయ్యారని గత యేడాది జాతీయకుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది. వివాహిత మహిళల్లో దాదాపు ఇరవైతొమ్మిది శాతం భర్తల చేతిలో శారీరక, మానసిక హింస చవిచూసినట్లు కూడా సర్వేలో వెల్లడయింది.యాభైనుంచి డెబ్బై శాతం భారతీయ మహిళలు జీవితకాలంలో కనీసం ఒకసారి అయిన గృహహింసకు గురైనవారేనని ఈ సర్వేలు వెల్లడిస్తున్నాయి. మహిళలపై కొనసాగుతున్న హింసపట్ల కొందరు రాజకీయ నాయకులు ఉదాసీన వైఖరి కనబరుస్తుండడం అధికార వర్గాల్లో కూడా అంతతీవ్రంగా పరిగణించకపోవడం వల్ల మహిళలపై హింస ఆందోళనకరస్థాయిలో పెరిగిపోతున్న వాదనను తోసిపుచ్చలేం. ఒక్క దేశరాజధాని ఢిల్లీనగరంలోనే మానభంగం కేసులు నలభైమూడు శాతానికి పెరిగినట్లు పోలీసు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. లైంగిక వేధింపులు ఏడువందల నుంచి వెయ్యికిపైగా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2020లో రోజుకు ఎనభైఏడు మానభంగాల కేసులు నమోదయ్యాయని జాతీయ నేరరికార్డుబ్యూరో 2020–21 నివేదిక వెల్లడిస్తున్నది. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబుచెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం అందరికి సాధ్యమయ్యే పనికాదు. ఒకవేళ అన్నీ సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో వేధింపులు ఆగిపోతాయని ఏ యువతీ నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఏదిఏమైనా మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, బలాత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అత్యాచార అభియోగంపై జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చి మళ్లీ అత్యాచారానికి పాల్పడుతు న్నారంటే చట్టంపట్ల ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెబుతున్నది. దేశంలో అత్యాచారాల పరిస్థితి నేరస్తులను కట్టడిచేయలేని నిస్సహాయ స్థితిని చూస్తే ఎప్పటికీ ఈ నేరాలు కట్టడి చేయలేమమోననిపిస్తున్నది. అలాని పాలకులు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అధికారులను నియ మిస్తున్నారు. కానీ ఆశించిన ఫలితాలు చేకూరకపోగా నేరాలు మరింతగా పెరుగుతున్నాయి. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు కేంద్ర,రాష్ట్ర పాల కులు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారతావనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకం అవుతుంది. ఇది దేశానికి ఏమాత్రం క్షేమం కాదు.

ప్రజల్ని ప్రేమించలేనివాడు
ఎన్నటికీ దేశభక్తుడు కాలేడు.



ప్రకాశం పంతులు

జయం అంతిమమైనది కానట్టే,
ఓటమి అన్నది ప్రమాకరమైనది
కాదు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### విఫలమవుతున్న లక్ష్యాలు

ప్రజాస్వామ్యంలో అధికారం ఒకేచోట వ్యవస్థీకృతం కాకుండా, ఒక వ్యవస్థ చేసే తప్పుల్ని మరోచోట సరిచేసుకునే ఏర్పాటును మన రాజ్యాంగం రాజ్యసభ ద్వారా చేసింది. భారత సమాఖ్య వ్యవస్థకు పెద్దల సభఆత్మవంటిది. అయితే ప్రజల ఆకాంక్షలకు తగినట్లుగా ప్రస్తుత రాజ్యసభ పనితీరు లేదనేది సుస్పష్టం. రాజ్యసభ ఏర్పాటులో ఎంత ఉదాత్తమైన లక్ష్యాలు ఉన్నా అమలులోకి వచ్చేసరికి అవి విఫలమవుతున్నాయి. మేధావులు, నిపుణులు,ఆలోచనాపరులతో ఉండాల్సిన రాజ్యసభకు రాజకీయ పార్టీలు కులం, డబ్బు ప్రాతిపదికన అన్ని పార్టీలు తమ సొంత ఎజెండాతో ప్రజాస్వామిక విలువలను, ప్రజల ఆకాంక్షలను తుంగలోకి తొక్కి సభ్యులను పంపిస్తున్నాయి. అనేక ఆరోపణలు ఉన్నవారికి చట్టసభలు అడ్డాగా మారుతున్నాయి. పారిశ్రామికవేత్తలు, కోటీశ్వరులు కోట్లు సీట్లను కొనుక్కొని ప్రవేశిస్తే ఇక సామాన్యులకు అవకాశం ఎలా లభిస్తుంది?

-సి.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

### జల సంక్షోభం

జలమే జీవనాధారం, జీవాధారం అన్నది నానుడి. కానీ మన దేశంలోమంచినీటి సంక్షోభంరోజురోజుకూ తీవ్రతరం అవడం, రానున్న కాలంలో తాగడానికి గుక్కెడు నీళ్లు దొరుకుతాయా అన్న ప్రశ్నకు కాదు అనే సమాధానం వస్తుంది. 2040వ సంవత్సరానికి తాగునీటికి తీవ్ర కరవు ఏర్పడుతుందని ఎన్నో అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వాలు కొన్ని కోట్ల మంది ఆవాసముంటున్న మనదేశంలో తాగునీరందించడానికి పెనుభారాన్ని మోయలేకమోస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు వెలువరించిన నివేదికలో ప్రపంచ జనాభాలో 18 శాతం కలిగివున్న భారత్ జల వనరులలో నాలుగుశాతం మాత్రమే ఉందని 133కోట్లమంది భారతీయులలో 78 శాతం మందికి భారత ప్రభుత్వం సరైన తాగునీరు అందించేకపోతుందనే చేదు నిజాలు వెల్లడించింది.

-విజయదుర్గ, విజయ్‌నగర్‌కాలనీ, హైదరాబాద్

### వేతనాలు సకాలంలో అందించాలి

ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖుజీతాలు అందక విలవిల్లాడుతున్నారు. నేటి వరకు జీతాలు వేయలేని పరిస్థితి. ఆర్థికశాఖ విడతలవారీగా జీతాలను సర్దుబాటు చేస్తుంది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వ ఉద్యోగులకు కష్టాలు తప్పవు. మొదటి తారీఖునే గృహ సంబంధిత రుణాలు కట్టలేక అపరాధ రుసుము భరిస్తున్నారు. ఇకనైనా ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇస్తే సంతోషం.

-వై.చంద్రకాంత్‌గౌడ్, సిద్ధిపేట

### చెట్లను నరికితే శిక్షించాలి

రోడ్లపై మధ్య ఉండేచెట్లను, రోడ్డుకు ఇరువైపులా ఉండే చెట్లను ఇష్టారాజ్యాంగా ముఖ్యంగా కేబుల్‌లైన్ వేసేవాళ్లు, ఫ్లెక్సు పెట్టే వారుఅడ్డమొచ్చిన కొమ్మలంటూ నరికిపారేస్తున్నారు. పెద్ద పెద్ద కొమ్మలు నరికిమోడులు మిగులుస్తున్నారు.జిహెచ్ఎంసి వారు చెట్లు నాటుటకు,వాటిని పెంచి పెద్ద చేయడానికి ఎంతో ఖర్చు, శ్రమపెడుతున్నారు.వీరి ఆగడాలకు అడ్డుకట్ట లేవా? పర్యావరణ శాఖ దీనిని గమనించి జాగ్రత్తలు తీసుకుని ఇలాంటి కార్యకలాపాలు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. ముఖ్యంగా వేసవికాలంలో ఉండవలసిన చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికివేసి చెట్ల విలువలను తెలియని మూర్ఖులను కఠినంగా శిక్షించే ఆదేశాలు అధికారులకు ఇవ్వాలి.రాజకీయ,ప్రాంతీయ ఒత్తిడులు లేకుండా ఈపై పనులు చేసే వారిని కఠినంగా శిక్షించాలి. అప్పుడే వారిలో భయం వస్తుంది. ఎవరికైనా కావలసింది నీడే కదా. ఆ నీడనే సర్వనాశనం చేయడం దేనికి.

-జి సీతారామయ్య, హైదరాబాద్

### దేశసేవపై అవగాహన పెంచాలి

దేశంలో పౌరులకు లింగబేధం, కుల,మత, విచక్షణ లేకుండా ప్రభుత్వాలు ప్రజలందరికీ ఇంటి వసతి, పౌష్టిక ఆహారం, ఉచితవిద్య,ఆరోగ్యం ప్రజలకు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు వారధిగా ఉండాలి. మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులు పరిరక్షించబడతాయి. నేటి విద్యార్థి, యువత ప్రభుత్వరంగంలో చేరి దేశ సేవ చేయాలనే ఆలోచనలకు స్వస్తి పలికి విదేశీ విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగంతోపాటు ఎక్కువ జీతాలు ఇస్తారని ఆశతో దేశసేవకు ఉపయోగపడుట లేదు. కావున పౌరసేవలు పౌర హక్కుల గురించి గ్రామస్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించి దేశ భక్తులుగా తీర్చిదిద్దాలి.

-ఎ. వేణుమాధవ్,హైదరాబాద్

### అన్నదాత గుండెల్లో గుబులు

రాబోవుఆరునెలల్లో అన్నివ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను రోజుకు 9 గంటల పాటు అందచేస్తున్నారు. ఇక నుంచి విద్యుత్ వినియోగాన్ని లెక్కించి అందుకు అయ్యే ఖర్చును నగదు బదిలీ కింద ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసి నేరుగా డిస్కమ్‌కు బదిలీ చేయనుంది. దశలవారీగా రాయితీని తీసివేసేందుకే మీటర్లు బిగిస్తున్నారని రైతులు సందేహిస్తున్నారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# గాంధీయిజమా? బ్రాందీయిజమా?

**ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండి అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నోసార్లు సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటించారు. 2004 ఎన్నికల్లో దశలవారీగా రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధి కారంలోకి వచ్చిన తర్వాత యేడాదికియేడాదికి ఆదాయం పెంచుకుంటున్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు పూర్తిచేసుకొని వజ్రోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకొంటున్నా గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడలేని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం దుర్భిణి పెట్టివెతికినా కన్పించక పోవచ్చు.**

దామెర్ల సాయిబాబ

'కరమ్‌చంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అనిఎంతో ఆవేదనతో అన్నాడు ఒక కవి. నిజానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం.స్వతంత్ర భారతావని వజ్రోత్సవాలు జరుపుకుంటున్నవేళ మహాత్ముడిని పదేపదే గుర్తు చేసుకుంటున్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను వల్లెవేసుకుంటున్నాం.ఆయన చూపిన మార్గంలో నడవాలని మన నేతలు పదేపదే ఉద్బోధిస్తూనేవుంటారు. కానీ ఆయన అందించిన ఈ మద్యపాన నిషేధం పిలుపును మాత్రం పక్కన బెట్టడం దురదృష్టకరం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మద్య పానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేది సిద్ధాంతం, నినాదం. అఖిలభారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నోసార్లు తీర్మానాలు చేశారు.ఆ మాటకొస్తే దాదాపు అన్ని పార్టీలు మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనే విషయంలో ఏకీభవించారనే చెప్పొచ్చు. అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధాన్ని దేశంలోని మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసురాష్ట్రం. ఆనాడు తాగుబోతులంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండేవికావు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. పూర్తి మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోనని సిగ్గు,బిడియం ఉండేది. తాగుబోతుల విషయంలో అప్పటి ప్రభుత్వాలు కూడా ఎంతో కఠినంగా వ్యవహరించేవి. దొంగసారా, మద్యంఅమ్మకం దారులపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చండి అంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నోసార్లు సంపూర్ణ మద్యనిషేధాన్ని ప్రకటించారు. 2004 ఎన్నికల్లో దశలవారీగా రాష్ట్రంలో మద్యనిషేధాన్ని అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధి కారంలోకి వచ్చిన తర్వాత యేడాదికియేడాదికి ఆదాయం పెంచుకుంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తిచేసుకొని వజ్రోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకొంటున్నా గుక్కెడు మంచినీళ్ల కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుండి బయటపడలేని పల్లెలు కోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామం దుర్భిణి పెట్టివెతికినా కన్పించక పోవచ్చు.బెల్టుషాపు విధానాన్ని ప్రవేశపెట్టి ఆనాడు తెలుగుదేశం నేతలు పుణ్యంకట్టుకున్నారు. ఇప్పుడు తగ్గించినా, పూర్తిగా కను మరుగు చేస్తున్నామని చెప్పినా ఏదోరకంగా ఆవ్యవస్థ కొనసాగుతూనే ఉన్నది. ఇక రికార్డుపరంగా సారాను నిషేధించారు కానీ, అమలుచేసే త్రికరణశుద్ధి పాలకులకు లేకపోవడం, దీనికితోడు సిబ్బంది కొరతకూడా నీరు గారుస్తున్నది. కారుచౌకగా లభించే గుడంబా, నాటుసారా వ్యాపారం తెలుగు రాష్ట్రాల్లో మూడు పువ్వులు, ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది. ఈ నాటుసారా, గుడంబా తయారీ ఒక కుటీర పరిశ్రమగా తయారై పోయింది. అప్పుడప్పుడు రికార్డులకోసం నాటుసారా బట్టీలను పగలకొట్టి కేసులు పెడుతున్నారు. కానీ కేసులన్నా, దాడులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా, పోలీసులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండా పోయాయి. అందుకే వారు పది బట్టీలు పగులకొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి. ఈ అక్రమసారా వ్యాపారాన్ని ఎలాగూ ఆపలేమని కొందరు మద్యం వ్యాపారులు మద్యం పేరుతో చీప్‌లిక్కర్ తయారుచేసి నాటుసారా తాగేవారిని తమవైపు తిప్పుకుంటున్నారు. ఒకరకంగా చెప్పాలంటే చీప్‌లిక్కర్ అంటే రంగుకలిపిన నాటుసారా. రెక్టిఫైడ్ స్పిరిట్‌లో నీళ్లకలిపి రంగు పొడి చల్లిసీసాల్లో నింపితే చీప్‌లిక్కర్ అవుతుంది. తగిన పరిణామంలో నీరు కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లిపోయినా, ఖాళీ సీసాలు సరిగ్గాశుభ్రం చేయకపోయినా, కలుషిత నీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్తా విషతుల్యంగా మారుతుంది. దీనికి తోడు కొందరు వ్యాపారులు త్వరగా కిక్ బాగా ఎక్కించాలని రసాయనికాలు, చివరకు పెస్టిసైడ్స్ కూడా కలుపుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ చీప్ లిక్కరే అత్యధికశాతం అమ్ముడు పోతున్నది.ఈచీప్ లిక్కర్ తాగి దేశవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుపేదలు ఆస్పత్రులపాలవుతు న్నారు. మరికొందరు ప్రాణాలు

**ఒక్క మాట**

పోగొట్టుకుంటున్నారు. తరచుగా ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఇంకొందరు ఈ చీప్‌లిక్కర్ తాగి కృంగికృశించి మంచానికి పరిమితమై లేవలేని స్థితిలో ప్రాణాంతక వ్యాధుల పాలవుతున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారులకు, పాలకులకు తెలియందికాదు. ఒకప్పుడు ఎక్సైజ్ అధికారులన్నా, పోలీసులన్నా గడగడలాడే ఈ వ్యాపారులు ఇప్పుడు పట్టించుకునే పరిస్థితిలో లేరు. ఆనాడు తాచుపాముల్లాగా బుస కొట్టిన ఎక్సైజ్ అధికారులు నేడు ఒకపక్క లంచాలు, మరోకపక్క రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గి వానపాముల్లాగా మారి కాలం గడుపుతున్నారు. అందుకు వీరిని నిందించే కంటే ఈ పాపానికి పాలకులనే బాధ్యులను చేయాలి. మద్యం మత్తులో జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. మహిళలపై అత్యాచారాలు,హత్యలు తదితర నేరాలకు అంతేలేకుండాపోతున్నది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన నిర్భయ కేసులో కానీ, హైదరాబాద్ శివారులో జరిగిన దిశ కేసులో కానీ దాదాపు అన్ని కేసుల్లోనూ నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. ఇక ప్రమాదాల గూర్చి చెప్పక్కర్లేదు. ఎనభైశాతానికిపైగా ప్రమాదాలు మద్యంమత్తులో వాహనచోదకులు ఉండడం వల్లనే జరిగినవేనని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక్కడ ఒక సంఘటన గుర్తుకువస్తున్నది. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో 'వారుణవాహిని' పేరుతో గ్రామాలకు గ్రామాలనే మత్తులో ముంచుతున్న రోజులవి. కరీంనగర్ కలెక్టర్, జిల్లాపరిషత్ ఛైర్మన్,అప్పటి పార్లమెంటు సభ్యుడు జువ్వాడి చొక్కారావుతోపాటు జిల్లా అధికారులు మల్యాల సమీపంలో ఒక అధికారిక కార్యక్రమంలో పాల్గొని తిరిగివస్తూ వరికోతలు ముగించుకొని ఇంటికి వెళ్తున్న మహిళలతో ముచ్చటించారు. మద్యం,వారుణవాహిని ద్వారా సారా అమ్మకాన్ని చొక్కారావు ఆ మహిళలను ప్రశ్నించారు. మద్యం, సారాఅమ్మకాల వల్ల కుటుంబాలు, కుటుంబాలే కూలిపోతున్నాయని, తాగుబోతుల సంఖ్య పెరిగిపోతున్నదని, చీకటిపడితే బయటకురాలేని పరిస్థితులు నెలకొంటున్నాయని ఆ మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు చొక్కారావు స్పందిస్తూ రెండురూపాయలకు కిలోబియ్యం కావాలి, రోడ్లు కావాలి, కరెంట్ సబ్సిడీలు కావాలి, జనతాచీరలు కావాలి, వీటన్నింటికి డబ్బులు ఎక్కడి నుండి వస్తాయి? ఎలా చేస్తామని ప్రశ్నించారు. అలావస్తున్న ఆదాయం కూడా కార్యక్రమాలు చేయడానికి దోహదపడుతున్నాయని ఉన్నతాధి ఒకరు వివరించారు. దీంతో అప్పటివరకు వెనుకనుండి సంభాషణ అంతా ఓపికగా వింటున్న ఒకయువతి ముందుకువచ్చి ఊరికొక వ్యభిచార గృహానికి లైసెన్సు ఇవ్వండి, లైసెన్సుకు ఫీజు పెట్టండి, అప్పుడు ఇంకా చాలాడబ్బు వస్తుంది. సంక్షేమ కార్యక్రమాలు ఇంకా పెద్ద ఎత్తున చేయొచ్చని అక్కడఉన్న పెద్దలను ఉద్దేశించి ఆవేశపూరితంగా అనడంతో ఒక్కసారిగా అందరూనివ్వెరపోయారు. మద్యపానం పట్ల మహిళలు ఎంతటి మానసిక వేదన చెందుతున్నారో ఆసంఘటన అద్దంపడుతున్నది.అప్పటికీ,ఇప్పటికీ పరిస్థితి మరింత దిగజారింది. తెలంగాణలో గతయేడాది సగటున రోజుకు ఎనభై రెండుకోట్ల రూపాయల మద్యం సేవించారని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మొన్న డిసెంబరు 31, జనవరి 1వ తేదీల్లో ఏకంగా రెండువందల నలభైఎనిమిది కోట్ల రూపాయల మద్యం విక్రయాలు జరిగాయి. గతఏడాది చివరి ఐదురోజుల్లో దాదాపు తొమ్మిది వందల కోట్ల రూపాయల మద్యాన్ని తాగారు. గత యేడాది మొత్తం ఒక్క తెలంగాణాలోనే ముప్పైవేల కోట్లరూపాయలకుపైగా మద్యాన్ని సేవించినట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. పొరు గునున్న ఆంధ్రప్రదేశ్‌లో మరింతదారుణంగా ఉంది. మద్యం ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలనేది నిత్యం అన్వేషణగా మారిపోయింది. రెండు దశాబ్దాల కాలంలో భారత్‌లో మత్తుపానీయాల వాడకం దాదాపు యాభైఐదు శాతం పెరిగిందని ఆర్థికసహకార అభివృద్ధి సంస్థ ఐదేళ్ల క్రితమే వెల్లడించింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు ఈ విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. ఆదాయం కోసం ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. దశలవారీగానైనా మద్యనిషేధం అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అప్పుడే మహాత్ముడిని మరిచిపో లేదంటూ యేటా ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతులకు, వర్ధంతులకు ఇప్పుడు అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్న వజ్రోత్సవాలకు అర్థంపర్థం ఉంటుంది. ●

# సామాన్యులకు సత్వర న్యాయం లభించేనా?

రావుశ్రీ

దేశం అంతా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఈజ్ ఆఫ్ లివింగ్ వలే భారతీయులు అందరికీ అనగా 'అండర్ ట్రయల్స్' అందరికీ త్వరితగతిన న్యాయం 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ఈ 75 సంవత్సరాల స్వాతంత్ర్యసంబరాలు ఆజాద్ కా అమృతోత్సవం వేళ అందాలని కోరుకుందాం. కారణం దేశవ్యాప్తంగా సుమారు ఐదుకోట్ల కేసులు వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్నాయి. 2009 లా కమిషన్ నివేదిక ప్రకారం ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తులు ఆధారంగా ప్రస్తుతం ఉన్న కేసులను పరిష్కరించడానికి సుమారు 464 సంవత్సరాలు పడుతుంది అని తెలిపారు. ఇటువంటి పరిస్థితులకు 46శాతం కారణాలు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు అని కూడా తెలిపింది.అందుకే 1924లో ఇంగ్లాండ్ చీఫ్ జస్టిస్ లార్డ్ హేవర్డ్ తరచూ మాట్లాడుతూ న్యాయంచేయడం మనవిధి.కానీ ఆ న్యాయం వేగంగా అందివ్వాలి అనే విషయంపై దృష్టికేంద్రీకరించాలి అని తెలిపారు.వాస్తవమే కదా.లేకపోతే రకరకాల కారణాలు వలన నేరం మోపబడిన వారు వాస్తవంగా నేరంలో భాగస్వామ్యం కాకపోతే, ఆ కుటుంబ సభ్యులుపడే ఆర్థిక, సామాజిక క్షోభ వర్ణనాతీతం. ఇటువంటి విషయాలు దృష్టిలో ఉంచుకుని శీఘ్రంగా న్యాయం అందించుటకు న్యాయస్థానాల సంఖ్య,న్యాయమూర్తుల సంఖ్య,మౌలిక సదుపాయాలు, రకరకాల యంత్రాంగం సమకూర్చుకుని కేసులను సత్వరమే పరిష్కరించాలి. అందులో భాగంగానే ఇటీవల న్యాయమూర్తుల నియామకాలు వేగవంతంచేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ కారాగారాల్లో 3.5 లక్షల మంది అండర్ ట్రయల్స్‌గా ఉన్నారు. ఇక చాలా మంది లాయర్లు తమ ఫీజులు నగదు రూపంలో తీసుకుంటున్నారు. ఇక దేశ సర్వోన్నత న్యాయస్థానంలో ఒకసారి వాదన వినిపించడానికి పేరుపొందిన లాయర్లు లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారు అని తెలియవచ్చింది. ఇటువంటి పరిస్థితుల్లో సామాన్యులకు న్యాయం దక్కేనా? భారత రాజ్యాంగం ఆశించిన సమాన న్యాయం దేశ ప్రజలకు అందరికీ ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఎండమావి వలే ఉంటుంది అని అనుటలో సందేహంలేదు. కావున లాయర్లు తీసుకునే ఫీజులు కూడా డిజిటల్ రూపంలో ఉండాలనే డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ, ప్రధాని నరేంద్రమోడీ, న్యాయవ్యవస్థ ముఖ్యంగా న్యాయమూర్తులు నియామకంలో వేగంగా అడుగులు వేయుట అభినందనీయం.కొందరు వ్యక్తులు ఇటీవల న్యాయమూర్తుల విషయంలో రకరకాలుగా తక్కువగా కామెంట్స్‌చేయడం జరుగుతుంది.బెదిరించడం, మరికొందరిని హత్యచేయడంజరుగుతుంది. ఇది క్షమించరానినేరంగా ప్రభుత్వాలు,ప్రజలుచూడాలి. దేశం అన్నిరంగాల్లో అభివృద్ధిసాధించాలంటే, ప్రజలకు సత్వర న్యాయం జరగాలన్నా,శాంతి సౌభాగ్యాలతో జీవితాలు సాగాలన్నా న్యాయవ్యవస్థ మూలస్తంభం అనిగ్రహించాలి. ప్రభుత్వాలు పారదర్శకంగా పాలన అందించడానికి, రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ పనిచేయడానికి న్యాయవ్యవస్థ మూలస్తంభం అనిగ్రహించాలి. దేశం అన్నివిధాలుగా అభివృద్ధి సాధించాలంటే శాసన,కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థలతోపాటు మీడియా కూడా తమ పాత్రలు పారదర్శకంగా పాటించాలి. ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య స్ఫూర్తికి ప్రతిరూపంగా ఈ వ్యవస్థలన్నీ పనిచేయాలి. ●

# వ్యక్తిగత సమాచార గోప్యతా బిల్లుకు మంగళం!

డాక్టర్ ఎం. సురేష్ బాబు

దేశంలోని పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుంచి పరిరక్షించడమే లక్ష్యంగా వ్యక్తిగత సమాచార పరిరక్షణ బిల్లును కేంద్రం 2018లో తెరపైకి తెచ్చింది. నాలుగేళ్ల సుదీర్ఘ కాలం తరువాత వ్యక్తిగత డేటా రక్షణ బిల్లును కేంద్రం ఉపసంహరించుకుంది. సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంది. సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఈ బిల్లుకు 81 వసరణలు ప్రతిపాదించడంతో కేంద్ర సమాచార, సాంకేతిక మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. 2019 డిసెంబరు 11న ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. గోపత్యా హక్కు ప్రాథమిక హక్కు అని 2017 ఆగస్టులో సుప్రీంకోర్టు తేల్చిచెప్పిన అనంతరం 2019డిసెంబర్‌లో ఈ బిల్లుకు కేంద్రం రూపకల్పన చేసింది. ప్రజల సమాచార గోప్యతా చట్టానికి సంబంధించిన ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని విపక్షాలు ఆరోపించాయి. వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేసేందుకు ప్రభుత్వానికి అవకాశం కల్పించేలా గతంలో చట్టం జాతీయ భద్రత, ఇతర కారణాల పేరుతో వ్యక్తుల వ్యక్తిగత డేటాను యాక్సెస్ చేయడానికి ఈ చట్టం ప్రభుత్వానికి విస్తృత అధికారాలు కల్పిస్తున్నదని విమర్శించాయి. కేంద్ర దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలకు ఈ చట్టం నుంచి పలు మినహాయింపులు ఇచ్చింది. ప్రజల వ్యక్తిగత సమాచారానికి గోప్యత కల్పించడం, ఓ ప్రాధికార సంస్థ ద్వారా రక్షణ కల్పించడం ఈ బిల్లు ఉద్దేశం. జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలు, జాతీయ భద్రత, శాంతిభద్రతలు, దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలకు ఈ చట్టం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వొచ్చు. 2019 డిసెంబరులో ఇది సంయుక్త పార్లమెంటరీ కమిటీ ముందుకు వెళ్లింది. ఆ కమిటీ వివిధ రంగాల నిపుణులు, భాగస్వామ్య సంస్థలతో చర్చించి బిల్లులో అనేక మార్పుచేర్పులు చేసింది.వచ్చే పార్లమెంట్ సమావేశాల్లోనైనా బిల్లు చట్టరూపం దాలుస్తుందా? అనేది అనుమానమే! గత ఐదు సంవత్సరాలుగా వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించి దేశంలో చర్చోపచర్చలు జరుగుతూనే ఉన్నాయి. జస్టిస్ బి.ఎన్‌శ్రీకృష్ణ నేతృత్వంలో రూపొందించిన డేటా ప్రొటెక్షన్ బిల్లుని 2019లో పార్లమెంటులో ప్రవేశపెట్టి దీనికి సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేశారు. దాదాపు రెండు సంవత్సరాల తరువాత కమిటీ తుదినివేదిక ఇవ్వడం జరిగింది. పౌరుల వ్యక్తిగత గోప్యతకు రక్షణ కల్పించడానికి ఉద్దేశించిన పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2019 (పీడీపీ) ముసాయిదాకు పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఆమోదం తెలిపింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈబిల్లు ఉభయసభల ముందుకురానుంది. గోప్యత హక్కు, ప్రాథమిక హక్కు అని 2017 ఆగస్టులో సుప్రీం కోర్టు తేల్చిచెప్పిన అనంతరం 2019 డిసెంబర్‌లో ఈ బిల్లుకు కేంద్రం రూపకల్పన చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, నిఘా ఏజెన్సీలకు ఈ చట్టం నుంచి పలు మినహాయింపులు ఇచ్చింది. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని గోప్యత కల్పించడం, ఓ ప్రాధికార సంస్థ ద్వారా రక్షణ కల్పించడం ఈ బిల్లు ఉద్దేశం. జాతీయ ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశాలు, జాతీయ భద్రత, శాంతిభద్రతలు, దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు సంబంధించిన




అంశాల్లో కేంద్రప్రభుత్వం తమ దర్యాప్తు సంస్థలకు ఈ చట్టం పరిధినుంచి మినహాయింపు ఇవ్వొచ్చు. దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఆనాడు ఈ బిల్లును జెపిసి పరిశీలనకు నివేదించారు. కేంద్రప్రభుత్వం రాబోవు పార్లమెంటు సెషన్లో ప్రవేశపెట్టనున్న వ్యక్తిగత సమాచార రక్షణ బిల్లు తీవ్రమైన ప్రతిఘటనకు దారితీస్తున్నది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థ సమాచార గోప్యత విషయంలో కేంద్రం చూపుతున్న వివక్షే కారణం. ఈ బిల్లు చట్టంగా మారితే కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తిగత సమాచార రక్షణ విషయంలో విశేషాధికారులు దఖలు పడనున్నాయి. ఇది అంతిమంగా నియంతృత్వానికి దారితీసే ప్రమాదముందని ఆందోళనవ్యక్తం చేస్తున్న విపక్షాలు కేంద్రానికి అసమ్మతి నోట్‌పంపాయి. దేశంలో పౌరులు, వ్యక్తులు, సంస్థలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే విషయంలో ఆందోళనలు అంతకంతకూ పెరుగుతున్నాయి.ముఖ్యంగా పెగాసెస్ వంటి స్పైవేర్‌లను వాడటంద్వారా కేంద్రం ఇలాంటి వ్యక్తిగత సమాచారాన్ని తీసుకుంటోందని ఆరోపణలు వెల్లువెత్తుతుండడం, దీనిపై సుప్రీం కోర్టు సైతం నిపుణులకమిటీతో విచారణచేయిస్తున్న తరుణంలో పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం కేంద్రానికి సవాళ్లు విసురుతోంది. దీంతో కేంద్రంవ్యక్తిగత సమాచార రక్షణ బిల్లును తెచ్చేందుకు సిద్ధమవుతోంది. ప్రజల వ్యక్తిగత సమాచారంపై ప్రభు త్వానికి గుత్తాధిపత్యం ఉండేట్లు బిల్లు ఉందని విపక్షాల వాదన. కేంద్ర ప్రభుత్వం పౌరుల, సంస్థల వ్యక్తిగత సమాచారాన్ని రక్షించే పేరుతో తీసుకొస్తున్న బిల్లులో అంశాలపైవిపక్షాలు ముందే పెదవి విరుస్తున్నాయి.ఈ బిల్లువల్ల పౌరుల,సంస్థల వ్యక్తిగతసమాచారం, రక్షణ సంగతేమోకానీ కేంద్రానికి మాత్రం వారిపై పెత్తనం చెలాయించే విశేషాధికారాలు దఖలు పడటం ఖాయమంటున్నారు. ఈ బిల్లులో పొందుపరిచిన పలుఅంశాలపై విపక్ష ఎంపిలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ బిల్లు యధాతథంగా పార్లమెంటులో ఆమోదంపొందితే కేంద్రం తమకు కావాల్సిన వారి డేటాను మాత్రమే రక్షించే వీలుంటుందని, మిగతా డేటా కేంద్రం చేతుల్లోకి వస్తుంది అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఏ ఎజెన్సీనిఅయినా మొత్తంచట్టం నుంచి మినహాయించేలా కేంద్రప్రభుత్వానికి అపరిమితమైన అధికారాలను ఇది ఇవ్వ డానికి అలాగే సెక్షన్35పై అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వ్యక్తి గత సమాచారం ఇచ్చేందుకు సమ్మతించే నిబంధనల నుంచి ప్రభుత్వం,ప్రభుత్వసంస్థలు కొన్ని మినహాయింపులు ఇవ్వడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. ఈ బిల్లును ప్రస్తుత రూపంలో పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు బిల్లులోని సెక్షన్12,35 ప్రకారం ప్రభుత్వానికి, దాని సంస్థలకు అందించే విస్తృత మినహాయింపులపై జెపిసి కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది.ఆధునిక నిఘా నెట్‌వర్క్‌ను ఏర్పాటు,ఇలా పెట్టే నిఘాతో ఉత్పన్నమయ్యే హానిపై కేంద్రం దృష్టిసారించకపోవడం,ఈ బిల్లులో అంశాలపై పార్లమెంటరీ పర్యవేక్షణలేకపోవడం,ఫ్రేమ్‌వర్క్ కింద వ్యక్తిగతేతర డేటా నియంత్రణ, జరిమానాల లెక్కింపులో వైఫల్యంపై ఎక్కడ ప్రస్తావించలేదని జెపిసితెలిపింది. ఈ బిల్లులో లోపాలున్నాయి. పార్లమెంటులో చర్చకుపెట్టాలని పార్లమెంటరీ కమిటీ తీర్మానించింది. ఇప్పటికే వాట్సాప్,ఫేస్‌బుక్‌తో యూజర్ల డేటాను షేరింగ్ చేయడం భారత రాజ్యాంగం ప్రకారం ప్రైవసీఉల్లంఘన అవుతుందనే ఆందోళనల నేపథ్యంలో తాత్కాలికంగా ఈప్రైవసీ పాలసీ నిలిపివేస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో వెల్లడించింది. వ్యక్తిగత డేటా రక్షణ బిల్లును కేంద్రం తాత్కాలికంగా ఉపసంహరించుకుంది. సవరణతో మళ్లీ ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒక్కరోజులో 4.85 లక్షల మందికి కరోనా

## ప్రతి పదిలక్షల జనాభాలో 76వేల మందికి వైరస్ - ప్రపంచంలో 59.35 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు - 64.49 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 12:** ప్రపంచదేశాల్లో కరోనా బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. కొత్తగా గడచిన 24 గంటల్లో 4.85 లక్షలమందికి కరోనాసోకినట్లు తేలింది. ప్రతి పదిలక్షల జనాభాలో 76,139 మందికి వైరస్ సోకుతుంటే వారిలో 827 మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా మొత్తం 59.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 56.55 కోట్లకు పై బడ్డాయి. మరో 2.15 కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.83 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 18.88 లక్షలమంది చనిపోయారు. మరో 9491 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.02 కోట్లకుపైగా ఉంటే మరో 62.10 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.12 లక్షలమంది చనిపోయారు. మరో 9949 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.52 కోట్లకుపైగా ఉంటే మరో 54.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.58 కోట్లకుపైగా కరోనా బాధితులు వెలుగులోకిరాగా వారిలో 14.54 లక్షలమంది చనిపోయారు. మరో 13,144 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 79.69 లక్షలకుపైగా నమోదయ్యాయి. మరో 79.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికి కరోనాసోకి 13.20 లక్షల మంది చనిపోయారు. మరో 10,577 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.05 కోట్లకుపైడితే మరో 10.33 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.18కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.89 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాలపరంగా చూస్తే మొత్తం 1.18 కోట్లమందికి కరోనాసోకి వారిలో 17,956 మంది చనిపోయారు. రికవరీలు 1.14 కోట్లకుపైగా నమోదుకగా మరో 3,75లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# చేతులు జోడించి చెబుతున్నా..



## ప్రధాని పదవిపై నాకు ఆసక్తి లేదు

### బీహార్ సిఎం నితీష్

**పాట్నా, ఆగస్టు 12:** ప్రధాన మంత్రి పదవిపై తనకు ఆసక్తి లేదని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. ఈ విషయంలో రోజూ తనకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయని చెప్పారు. బిజెపి ఎన్డీఏతో తెగదెంపులు చేసుకున్న నితీష్ బీహార్లో జెడియూ, ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమితో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి పదవిపై తాను దృష్టిపెట్టవచ్చనే వార్తలను ఆయన ఖండించారు. చేతులు జోడించి చెబుతున్నా. నాకు అలాంటి ఆలోచనలు లేవు. అందరి కోసం పనిచేయడమే నా పరి. ప్రతిపక్షాలన్నీ కలిసి పనిచేసేలా కృషి చేస్తాను. వాళ్లు కూడా ఇదే పని చేస్తే బాగుంటుంది అని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి నుంచి వైదొలిగి మిత్రపక్షమైన బిజెపికి నమ్మకద్రోహం చేశారంటూ బిజెపి నేతలు చేస్తున్న ఆరోపణలపై నితీష్ స్పందించారు. ఇవి అర్థరహిత, నిరాధార ఆరోపణలు అన్నారు. ఇక బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్‌కు జెడ్ ప్లస్ భద్రత కల్పించడంపై ప్రశ్నించే హక్కు బిజెపికి లేదన్నారు. తేజస్వి భద్రతకు అభ్యంతరం చెప్పాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. తేజస్వి డిప్యూటి సిఎం. అతను జెడ్ ప్లస్ భద్రత ఎందుకు పొందకూడదు? బిజెపి వాళ్లు పిచ్చి మాటలు మాట్లాడతారు. అవన్నీ పనికిరావిని అని నితీష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తన సెక్యూరిటీ,



తనయుడిపై ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని వేసిన రఘురామ పిటిషన్‌ను సుప్రీం కోర్టు శుక్రవారం డిస్మిస్ చేసింది. కాగా ఎపి ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై దాడి కేసులో రఘురామ సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఇక విచారణ సందర్భంగా పిటిషనర్ తరపు లాయర్ అదనపు సమాచారం కోసం సమయం కోరారు. ఈ క్రమంలో ధర్మాసనం కేసు ఎఫ్ఐఆర్ దశలోనే ఉంది కదా, విచారణ కానివ్వాలని అభిప్రాయం వ్యక్తం చేస్తూ అత్యున్నత న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఇదిలా ఉండగా, రఘురామ కృష్ణరాజుకు తెలంగాణ హైకోర్టులో కూడా చుక్కెదురైన విషయం విదితమే. గచ్చిబౌలి పిఎస్‌లో దాఖలైన కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా, హైకోర్టు పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది. అయితే రఘురామకృష్ణరాజు ఇంటి వద్ద విధి నిర్వహణలో ఉన్న ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంట్లో నిర్బంధించి దాడి చేశారన్న విషయంలో గచ్చిబౌలి పిఎస్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలో కేసు కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలుచేశారు. పిటిషన్‌పై విచారణలో భాగంగా కోర్టులో పోలీసులు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌ను ఇంటోలన నిర్బంధించి దాడి చేశారని కోర్టుకు తెలిపారు. ఈ విషయంలో తమ వద్ద తగిన ఆధారాలు ఉన్నాయని కోర్టుకు చెప్పారు. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని పోలీసులు స్పష్టం చేశారు. సిఆర్‌పిఎఫ్ సిబ్బంది సస్పెండ్ అయ్యారని తెలిపారు. దీంతో పోలీసుల వాదనతో ఏకీభవించిన హైకోర్టు, రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు పేర్కొంది.

# రిటైల్ ద్రవ్యోల్బణం 6.71%

## ఆర్‌బిఐ అంచనాలను దాటేసిన ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్ ద్రవ్యోల్బణం జులైనెలలో 6.71శాతంగా నమోదయింది. గడచిన మార్చినెలనుంచి చూస్తే ఆరునెలల కనిష్టానికి నమోదయిందని అంచనావేసినా రిజర్వుబ్యాంకు లక్ష్యం కంటే పెరిగింది. ఏడునెలలుగా ఆర్‌బిఐ అంచనాలు దాటి రిటైల్‌ద్రవ్యోల్బణం నమోదవుతోంది. జూన్‌నెలలో ఏడుశాతం నమోదయింది. వరుసగా మూడోనెలలో కూడా ఏడుశాతమే నమోదయింది. ఏడాది క్రితం ఇదేనెలలో 7.01శాతంగా ఉంది. గతనెలలో ఆహారధరలు కొంతమేర తగ్గాయి. అయితేఇందన ధరలు కూడా కొంతమేర ఒత్తిడిని తగ్గించాయనే చెప్పాలి. జులైనెలలో ఆహారద్రవ్యోల్బణం 6.75శాతంగా ఉంది. అదే జూన్‌నెలలో 7.75శాతంగా నమోదయింది. జులైనెలలో రిటైల్‌ద్రవ్యోల్బణం అంచనాలకు అనుగుణంగానే నమోదయిందని కోటక్ మహీంద్ర చీఫ్ ఎకానమిస్ట్ ఉపాసనా భరద్వాజ్ అన్నారు. అయితే ఆర్‌బిఐ ఆరుశాతం కంటే మించి నమోదయింది. 2023 జనవరి వరకూ కూడా ఇదే తీరు కొనసాగవచ్చని ఆమె చెప్పారు. రెపోరేట్లు కూడా ఈ ఏడాది చివరినాటికి ఆరుశాతంగా ఉండవచ్చని, ఆర్‌బిఐ తటస్థ వైఖరిని అనుసరించే అవకాశాలు లేకపోలేదని కోటక్ ఆర్థికవేత్త తెలిపారు. జనవరినెలలో ఆరుశాతం ఉంటే



ఫిబ్రవరిలో 6.1, మార్చిఎలో ఏడుశాతం, ఏప్రిల్‌లో 7.8శాతం, మేనెలలో ఏడు, జూన్‌లో ఏడు, జులైలో 6.7శాతంగా నమోదయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు తొమ్మిదిశాతంగా ఉంది. ఉక్రెయిన్ సంక్షోభానికి ముందే బ్యారెల్‌కు 100 డాలర్లకంటే తక్కువకు వచ్చింది. ప్రభుత్వం కూడా జోక్యంచేసుకుని ఇంధనంపై సుంకాలు తగ్గించడం, గోధుమలపై ఆంక్షలు వంటివి కొంతమేర ఊతం ఇచ్చాయనే అంచనా. అయితే ఇప్పటికీ వినియోగరంగ ధరలు రానున్న కాలంలో కొంతమేర పెరుగుతాయన్న అంచనాలున్నాయి. ఆర్‌బిఐ అంచనాలు ద్రవ్యోల్బణంపరంగా ఎగువస్థాయిలో నాలుగుశాతంగా అంచనావేసి రెండుశాతం ఆటూ ఇటూగా ఉంటుందని వెల్లడించింది. అంటే ఆరుశాతంవరకూ ఉండవచ్చని అంచనావేసింది. అందుకు అనుగుణంగాచూస్తే ఇపుడు ఆర్‌బిఐ అంచనాలకంటే కూడా ద్రవ్యోల్బనం పెరిగింది. ద్రవ్యోల్బణగణాంకాలు వెలువడటంతో తన కీలక రెపోరేట్‌ను మొట్టమొదటిసారిగాపెంచింది. 40 బేసిస్‌పాయింట్లు పెంచింది. మేనెలలో జరిగిన సమావేశంలో తీసుకున్న చందంగానే జూఇన్‌లో 50బేసిస్‌పాయింట్లు, ఆగస్టులో 50 బేసిస్‌పాయింట్లు పెంచింది. ప్రస్తుతం రెపోరేటు 5.40శాతంగా ఉంది. అంతకుముందు ఈనెలలో ఆర్‌బిఐ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థికసంవత్సరానికి ఎలాంటిమార్పు ఉండదని 6.7శాతంగా ఉంటుందని వెల్లడించింది. 2022:23 ఆర్థికసంవత్సరంలో మొదటి మూడుత్రైమాసికాల్లో ఇదే తీరునడుస్తుందని అంచనావేసింది. భారత్‌లోని గ్రామీణ ప్రాంతంలో ద్రవ్యోల్బణం జూన్‌నెలలో 7.09శాతం ఉంటే జులై నెలలో 6.80శాతంగా ఉందని తేలింది. పట్టణప్రాంతాల్లో రిటైల్‌ద్రవ్యోల్బణరేటు 6.49శాతంగా ఉంటుందని తేలింది. అలాగే పారిశ్రామిక ఉత్పత్తి జూన్‌నెలలో 12.3శాతంగా ఉంది. మేనెలలో 19.6ఝశాతంపెరిగితే జూన్‌నెలకు కొంతమేర తగ్గింది. 2020 మార్చినెల నాటికి కరోనా వైరస్ దేశం మొత్తం కుదిపేయడంతో 18.7శాతంనుంచి 57.3శాతానికి ఉత్పత్తి మందగించింది. లాక్‌డౌన్లు, కరోనా ఆంక్షల కారణంగానే తగ్గినట్లు కేంద్రం చెపుతోంది.

# క్షమాపణలు కోరిన బ్రిటిష్ హై కమిషనర్

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** యుకే వీసా అనుమతుల్లో జాప్యం విషయమై భారత్‌లోని బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ స్పందించారు. వీసాలు అనుమతుల్లో జాప్యం గురించి వివరిస్తూ ట్విట్టర్ వేదికగా ఒక విడియో సందేశాన్ని పంపించారు. ఈ మేరకు అలెక్స్ విడియోలో యుకే వీసాల విషయమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిని ఉద్దేశించి ఎల్లిస్ ఇలా అన్నారు. "మీలో చాలా మంది 15 రోజుల పని నిమిత్తం యుకేకి వెళ్లడానికి వీసాలను దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇలాంటి వాటికి సంబంధించి పలు వీసా అప్లికేషన్స్ వచ్చాయి. ఆయా వీసాల ప్రాసెసింగ్‌కి



సమయం పడుతోంది. ఈ ఆలస్యం కారణంగా నష్టపోతున్న ప్రతి ఒక్కరికి క్షమాపణలు చెబుతున్నాయి. కొవిడ్ తర్వాత యుకే వీసాలకు డిమాండ్ పెరిగింది. అంతేకాకుండా రష్యా ఉక్రెయిన్‌ల యుద్ధం వల్ల కూడా ఈ డిమాండ్ మరింత ఎక్కువైందని చెప్పారు. అలాగే ఈ వీసా ప్రక్రియ వేగవంతం చేసుకునేలా ప్రజలకు శిక్షణ ఇస్తాం. మొదటగా చాలా మంది ప్రాధాన్యత ఇచ్చే వీసా సేవనే మీకు అందుబాటులో ఉంచుతాం. అలాగే మీ వద్ద కావాల్సిన సరైన పత్రాలు ఉన్నాయని నిర్ధారించడంలో మాకు సహరించండి. అలాగే మీ వీసా సురక్షితంగా ఉండే వరకు మీ విమానటిక్కెట్‌కు కట్టుబడి ఉండొద్దు. యుకే వీసాలు పరిమితి గడువులోగా మంజూరయ్యేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. కేవలం సందర్భకుల వీసాలు జారీచేయడానికే ప్రస్తుతం ఆరు వారాల సమయం పడుతుంది. కొన్ని రకాల వీసా అప్లికేషన్లకు మూడు వారాలకు పైగా పట్టొచ్చు. సాధ్యమైనంత త్వరగా ఈ వీసాలు జారీచేసేలా తాము కృషి చేస్తున్నాం అని అన్నారు.



# రాఖీ అంటేనే ఆ గ్రామంలో భయం

**లక్నో, ఆగస్టు 12:** రక్షబంధన్ అంటే ఒక పండుగ కాదు అన్నచెల్లెల్లు, అక్కతమ్ముళ్ల మధ్య ఒక విడదీయలేని బంధం. ప్రతి కష్టంలో తోడు ఉంటానని అన్నతమ్ముళ్లు ఇచ్చే అభయం. కానీ రాఖీ పండుగ అంటేనే ఓ గ్రామం హడలిపోతుంది. యుపిలోని దుమారియాడిహ్ భిఖంపూర్ జగత్ పూర్వా గ్రామంలో ఎవరూ రాఖీ గురించి ఉత్సాహంగా ఉండరు లేదా పండుగ పేరును కూడా ఉచ్ఛరించరు. రక్షాబంధన్ జరుపుకుంటే, తమకు చెడు జరుగుతుందని వారు నమ్ముతారు. ఈ పండుగ రోజే గతంలో అనేక అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. జగత్ పూర్వాలో 20 గృహాలు ఉన్నాయి. అక్కడ దాదాపు 200 మంది పిల్లలు రాఖీ అంటే భయపడుతున్నారు. సమీప గ్రామాలలో కూడా రక్షాబంధన్ అనే పదాన్ని చెబితేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అక్కడి సోదరీమణులు ఆ రోజు రాఖీలు కట్టడానికి నిరాకరిస్తారు. తమ పూర్వీకులు నెలకొల్పిన సంప్రదాయాలను ఉల్లంఘించ కూడదన్నారు. "ఏమా ఇళ్లలో సోదరీమణులు తమ సోదరుల మణికట్టుపై దారం కట్టినప్పుడల్లా, ఈ గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరిగాయి" అని ఆ గ్రామానికి చెందిన కొంత మంది చెప్పారు. "1955లో స్వాతంత్ర్యం వచ్చిన ఎనిమిదేళ్ల తర్వాత మా కుటుంబంలో రక్షా బంధన్ రోజు ఉదయం ఒక యువకుడు హత్యకు గురయ్యారని సూర్యనారాయణ మిశ్రా అన్నారు. ఒక దశాబ్దం క్రితం రక్షా బంధన్ రోజున సోదరీమణుల అభ్యర్థనపై రాఖీ కట్టాలని నిర్ణయించుకున్నారు. కానీ ఆ రోజు కూడా ఏదో ఒక అవాంఛనీయ సంఘటన జరిగింది. ఆ తర్వాత రాఖీ కట్టుకునే ధైర్యం ఎవ్వరూ చేయలేదు. ఈ రోజు కూడా ఈ భయం సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టకుండా అడ్డుకుంటుందని మరొకరు చెప్పారు.

# బెంగాల్ సిఎంకు షాక్.. మాజీ ఎంపి రాజీనామా

**కోల్‌కతా, ఆగస్టు 12:** బెంగాల్ సిఎం మమత బెనర్జీకి ఎదురు దెబ్బ తగిలింది. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్దిరోజులకే రాజ్యసభ మాజీ ఎంపీ పవన్ వర్మ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. జనతాదళ్ (యునైటెడ్) నుంచి గతయేడాది నవంబర్‌లో తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. తృణమైల్ కాంగ్రెస్‌లో చేరిన 10 నెలలకే తను పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు ట్విట్టర్‌లో ప్రకటించారు. ప్రియమైన మమత బెనర్జీ జీ, దయచేసి తృణమూల్ కాంగ్రెస్‌కు నా రాజీనామాను ఆమోదించండి. మీ అభిమానానికి, మర్యాదలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని అంటూ పేర్కొన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణ పాటించడం లేదని ఆరోపిస్తూ, జనతాదళ్ అప్పటి జాతీయ డిప్యూటీ చైర్మన్ ప్రశాంత్ కిషోర్‌తో పాటు వర్మను జనవరి 2020లో బహిష్కరించింది. పవన్ వర్మ దేశాలకు భారత రాయబారిగా, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతినిధిగా పనిచేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 16,561, మృతులు 49

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,42,23,557

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 16,561 కేసులు నమోదయ్యాయి. 49 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,23,557కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,73,094మంది కోలుకోగా 1,23,535మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,928కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.53 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,66,243కి చేరగా, 79,06,291మంది వరకు కోలుకున్నారు. 1,48,162మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,34,188కి చేరింది. అందులో 66,53,895మంది కోలుకున్నారు. 70,602మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,26,085కి చేరింది. అందులో 39,75,855మంది కోలుకున్నారు. 40,176 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,56,430కి చేరింది. అందులో 35,10,109మంది కోలుకున్నారు. 38,033మంది మరణించారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన నళిని

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న నళినీ శ్రీహరన్ తనను విడుదల చేయాలని కోరుతూ



సుప్రీంకోర్టును ఆశ్రయించారు. నళిని జూన్ 17న మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేసింది. మద్రాస్ హైకోర్టు ముందస్తు విడుదల కోసం ఆమె చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే ఇదే కేసులో దోషిగా ఉన్న ఎజి పెరారివాలన్‌ను అత్యున్నత న్యాయస్థానం తీర్పు మేరకు మే నెలలో విడుదల చేయాలన్ని ఆమె గుర్తు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. ఈ కేసులో రవిచంద్రన్ కూడా విడుదల చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషులుగా తేలిన నళినీ శ్రీహరన్, రవిచంద్రన్, రాష్ట్ర గవర్నర్ అనుమతి లేకుండానే తమను విడుదల చేయాలంటూ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, దీనిని జూన్ 17న తిరస్కరించింది. దీంతో ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. 31యేళ్లకుపైగా జైలు జీవితాన్ని అనుభవించానని, తనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ నళిని శ్రీహరన్ పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై 2015 నుంచి తమిళనాడు గవర్నరు వద్దే పెండింగ్‌లో ఉందని, నళిని పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చిందని ఆమో తరపున న్యాయవాది సర్వోన్నత న్యాయస్థానానికి వెల్లడించారు. ఇదే హత్య కేసులో విక్ష అనుభవిస్తున్న ఏడుగురిలో ఒకరైన ఎజీ పేరారివాలన్‌ను విడుదల చేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం, మే 18న సుప్రీంకోర్టు తన అసాధారణ అధికారాలను వినియోగించింది. 30యేళ్లకుపైగా శిక్ష అనుభవిస్తున్న నేపథ్యంలో విడుదల చేయాలని పేర్కొంది. ఎజి పెరారివాలన్ విడుదల తర్వాత, రవిచంద్రన్, ఆయనతో సహా మిగిలిన ఆరుగురు దోషులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ప్రభుత్వాన్ని కోరారు. గవర్నరు విడుదల ఫైళ్లను మూడేళ్లుగా పరిగణనలోకి తీసుకోకుండా ఉంచారని, ఇది రాజ్యాంగ వ్యతిరేకమంటూ వారు పేర్కొన్నారు.



# నోయిడాలోని 40 అంతస్తుల కూల్చివేతకు గడువు పొడిగింపు

**నోయిడా, ఆగస్టు 12:** నోయిడాలో నిబంధనలకు విరుద్ధంగా 100 మీటర్ల ఎత్తులో కట్టిన 40 అంతస్తుల జంట టవర్లను ఈ నెల 28వ తేదీన కూల్చివేయనున్నారు. ఈ టవర్లను ముందుగా ఈ నెల 21న కూల్చివేయాలని కోర్టు ఆదేశించింది. తాజాగా కూల్చివేత డెడ్‌లైన్‌ను వారం రోజులు పొడిగింది. మొత్తం ప్రక్రియను సెప్టెంబర్ 4వ తేదీలోగా పూర్తి చేయాలని నోయిడా అథారిటీని ఆదేశించింది. దివాలా తీసిన సూపర్ టెక్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ నిర్మించిన ఈ టవర్స్‌ను కూల్చేందుకు మరికొంత గడువు కావాలని నోయిడా అధికారులు కోర్టును కోరారు. వారి విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. అంతకుముందు రోజే పేలుడు పదార్థాలతో ఈ జంట టవర్లను నేలమట్టం చేయడానికి సుప్రీంకోర్టు నియమించిన సాంకేతిక నిపుణుడు ఆమోదం తెలిపాడు.

ఈ నెల 28వ తేదీనే కూల్చివేత చేపట్టాలని చెప్పినప్పటికీ, ఏదైనా సాంకేతిక లోపాలు, వాతవరణ సంబంధిత సమస్యలు ఏర్పడితే కూల్చివేత పూర్తి చేసేందుకు వారం రోజుల బఫర్ టైమ్ ఇచ్చింది. జంట టవర్ల కూల్చివేతకు 3,500 కిలోల పేలుడు పదార్థాలను ఉపయోగిస్తామని అధికారులు తెలిపారు. వీటిని టవర్ల పిల్లర్లతో పాటు ఇతర ప్రాంతాల్లో చేసిన 9,400 రంధ్రాల్లో నింపుతామన్నారు.

రియల్ ఎస్టేట్ దిగ్గజం సూపర్‌టెక్ నిర్మించిన 40 అంతస్తుల ట్విన్ టవర్లను కూల్చివేయాలని గత యేడాది ఆగస్టు 31న సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ టవర్లలో 900 ఫ్లాట్లు, 21 దుకాణాలు ఉన్నాయి.

# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల దుశ్చర్య

## వలస కూలీ దారుణ హత్య

**శ్రీనగర్, ఆగస్టు 12:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరో దారుణానికి పాల్పడ్డారు. బండిపొర జిల్లాఓని సోద్‌నారా సంబాల్ ప్రాంతంలో ఓ వలస కార్మికుడిని కాల్చిచంపారు. బందిపూర్ జిల్లాలోని అజాస్ ప్రాంతంలో గురువారం అర్ధరాత్రి ఈ దాడి జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులు కార్మికుడిని లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరిపారని, దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అక్కడ మరణించాడని జమ్మూకశ్మీర్ పోలీసులు వెల్లడించారు. మృతుడు బీహార్‌లోని మధేపురాకు చెందిన మహ్మద్ అమ్రేజ్‌గా గుర్తించారు. అర్ధరాత్రి సమయంలో ఉగ్రవాదులు మహ్మద్ అమ్రేజ్‌పై కాల్పులు జరిపారని, అతన్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా, అక్కడ మరణించినట్లు కశ్మీర్ జోన్ పోలీసులు ట్వీట్ చేశారు. కాగా గురువారం రాజౌరి జిల్లాలోని సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురు జవాన్లు అమరులయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో సైనికులు ఇద్దరు ముష్కరులను మట్టుబెట్టారు.



ఈ దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ఉగ్రవాదులు వలస కార్మికుడిని లక్ష్యంగా చేసుకుంటూ దాడికి పాల్పడ్డారు. దీంతో జమ్మూకశ్మీర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ ప్రాంతంలో ముమ్మర తనిఖీలు కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

# కారుణ్య మరణం కోసం స్విట్జర్లాండ్‌కు..

## అడ్డుకోవాలని కోర్టులో పిటిషన్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోన్న ఓ వ్యక్తి కారుణ్య మరణానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. భారత్‌లో అందుకు అనుమతి లేకపోవడంతో స్విట్జర్లాండ్ వెళ్లి మరణించేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో చికిత్స పేరు చెప్పి యూరప్ వీసా కూడా పొందాడు. అయితే, ఆయన వెళ్లేది చికిత్స కోసం కాదని కారుణ్య మరణానికేనంటూ బాధితుడి మిత్రురాలు పేర్కొంటున్నారు. దీంతో ఆయనను స్విట్జర్లాండ్ వెళ్లకుండా అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. మైయాల్జిక్ ఎన్సెఫలోమైయోలిటీస్ అనేది దీర్ఘకాలిక అలసట వ్యాధి. వ్యాధి బయటపడిన కొన్ని నెలల్లోనే శారీరకంగా, మానసికంగా తీవ్ర సమస్యలు ఎదురవుతాయి. దీంతో వ్యక్తి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది. ఈ వ్యాధికి చికిత్స లేదు. నోయిడాకు చెందిన ఓ 49 యేళ్ల వ్యక్తి 2014 నుండి ఈ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్నాడు. కొన్నిరోజుల క్రితం వరకు ఎయిమ్స్‌లో చికిత్స తీసుకున్నాడు. కొవిడ్ కారణంగా దాతల సహాయం నిలిచిపోవడంతో చికిత్సకు ఆటంకం కలిగింది. దీంతో ఇటీవల ఆరోగ్యపరిస్థితి మరింత క్షీణించడంతో ప్రస్తుతం బెడ్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కారుణ్య మరణానికి సిద్ధమైన బాధితుడు స్విట్జర్లాండ్ వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశాడు.

# జాన్సన్ అండ్ జాన్సన్ బేబి టాల్కమ్ పౌడర్‌లో కేన్సర్ కారకాలు

## ప్రపంచవ్యాప్తంగా అమ్మకాలు నిలిపివేయనున్న సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగించే జాన్సన్ అండ్ జాన్సన్ బేబీ టాల్కమ్ పౌడర్ 2023 తర్వాత కనిపించదు. ఈ ఉత్పత్తిని 2023లో నిలిపివేయాలని కంపెనీ నిర్ణయం తీసుకుంది. దీని స్థానంలో కార్న్ స్టార్చ్‌తో చేసిన పౌడర్‌ను ప్రవేశపెట్టనుంది. జాన్సన్ అండ్ జాన్సన్ తాను విక్రయించే బేబీ టాల్కమ్ పౌడర్ కారణంగా వినియోగదారుల నుంచి సుమారు 38 వేల కేసులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇందులోని ఆస్బెస్టాస్ ఓవేరియన్ కేన్సర్‌కు దారి తీస్తున్నట్లు పలువురు మహిళలు కోర్టు మెట్లెక్కారు. కానీ దశాబ్దాల పాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన స్వతంత్ర దర్యాప్తులో తమ ఉత్పత్తి సురక్షితమేనని వైద్య నిపుణులు తేల్చినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా పోర్ట్‌ఫోలియోను మదించిన తర్వాత, బేబీ పౌడర్ ఉత్పత్తుల తయారీకి కార్న్ స్టార్చ్‌కు మళ్లాలని నిర్ణయించినట్లు జాన్సన్ అండ్ జాన్సన్ ప్రకటించింది. ఇప్పటికే కొన్ని దేశాల్లో కార్న్ స్టార్చ్ పౌడర్‌ను విక్రయిస్తున్నట్లు పేర్కొంది. జాన్సన్ అండ్ జాన్సన్ టాల్కమ్ పౌడర్‌ను 20 20లోనే అమెరికా, కెనడాలో నిలిపివేసింది.



రక్షాబంధన్ సందర్భంగా శుక్రవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు

# ప్రగతిభవన్‌లో రాఖీ వేడుకలు

≫ సిఎం కెసిఆర్ శోభమ్మ దంపతులు పాల్గొన్న పెద్దలు కూడా చిన్నారులను దీవించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ సతీమణి శైలిమ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

అంతకు ముందు ఉదయం ప్రగతి భవన్‌లో తన అన్న కెటిఆర్(మినిస్టర్)కు చెల్లె కవిత(ఎమ్మెల్సీ) రాఖీ కట్టి రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. కెటిఆర్ చెల్లెలు సౌమ్య(చిన్నమ్మ కూతురు,ఎంపీ సంతోష్‌కుమార్ సోదరి) రాఖీ కట్టి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రగతి భవన్ కార్యాలయం మహిళా సిబ్బంది రాఖీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.

# గీతాలాపన

≫ మించి, మైక్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి స్థానికంగా విస్తృత ప్రచారం చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా 16న ఉదయం 11-30 గంటలకు ఆ చారిత్రాత్మక కార్యక్రమంలో పాల్గొనాలని, జాతీయ గీతం ఆలపించే సమయంలో ఎటువంటి శబ్దాలు లేకుండా, అత్యంత క్రమశిక్షణతో జాతీయ గీతం ఆలపించాలని ఆయన తెలిపారు.

**గోల్కొండ కోటలో 15న భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు, ఏర్పాట్ల పరిశీలన**

ఈనెల 15వ తేదీన చారిత్రక గోల్కొండ కోటలో నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉదయం 10-30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. జాతీయ పతాకానికి గౌరవంగా నేషనల్ సెల్యూట్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీనికి ముందుగా ముఖ్యమంత్రి పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు 1000 మంది కళాకారులు స్వాగతం పలకుతారని ఆయన తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. వజ్రోత్సవాలలో భాగంగా ఈనెల 16వ తేదీన ఉదయం 11-30 గంటలకు నిర్వహించే సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో సమాజంలోని ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమయంలో ప్రతి రహదారిలో ట్రాఫిక్ నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ కార్యాలయం,ప్రముఖ చారిత్రక ప్రదేశాలు,అన్నింటిలో సామూహిక జాతీయ గీతాలాపనకు ఏర్పాట్లు చేశామని వివరించారు. ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ,ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్ రంజన్,అడిషనల్ డిజీ జితేందర్,ఇంటలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్‌కుమార్,జీఏడీ కార్యదర్శి శేషాద్రి,రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, జిహెచ్‌ఎంసీ కమీషనర్ లోకేశ్‌కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్,విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన,టిఎస్ ఆర్టీసి ఎండి సజ్జనార్, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ హరికృష్ణ,టిఎస్‌టిడిసి ఎండీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ఫలితాలు

≫ సంబంధించిన తేదిలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన ఫీజులను ఇంకా నిర్ణయించలేదని.. అందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి రాగానే నిర్ణయం తీసుకుంటామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి విలేకరుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇంజనీరింగ్ టాప్-10 ర్యాంకుల్లో మొదటి ర్యాంకు.. 9, 10 ర్యాంకులు తెలంగాణ విద్యార్థులు సాధించగా.. 2 నుంచి 8 వరకు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో మొదటి మూడు ర్యాంకులు ఏపీ విద్యార్థులు సాధించారు. రాష్ట్రంలో పోటీ పరీక్షల నిర్వహణలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి బాగా పనిచేసిందని మంత్రి తెలిపారు.

అలాగే ఎంసెట్ నిర్వహకులు కూడా కొవిడ్ నిబంధనల మేరకు పరీక్షలను నిర్వహించి.. ఫలితాల వెల్లడికి కృషి చేశారని తెలిపారు. ఎంసెట్‌కు 1,72,238 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1,56,860 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 1,26,140 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 80.41 శాతం మంది అర్హత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మసీలో 94,476 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 80,575 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 71,180 మంది అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 88.34 శాతం మంది అర్హత సాధించారు.

**ఇంజనీరింగ్ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|---|
| 1 | పోలు లక్ష్మిసాయి లోహిత్‌రెడ్డి | రంగారెడ్డి | 151.61 |
| 2 | నక్కా సాయిదీప్తికా | శ్రీకాకుళం | 150.54 |
| 3 | పొలిశెట్టి కార్తికేయ | గుంటూరు | 150.53 |
| 4 | పల్లి జలాక్షి | శ్రీకాకుళం | 149.95 |
| 5 | మెంద హిమవంశీ | శ్రీకాకుళం | 149.86 |

**అగ్రికల్చర్, ఫార్మసీ టాప్-5 ర్యాంకుల వారి వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిలా | మార్కులు |
|---|---|---|---|
| 1 | గడ్డమీది నాగరాణి | మేడ్చల్ | 81 |
| 2 | పాటిబండ ఆదిలక్ష్మి ప్రియ | మేడ్చల్ | 80 |
| 3 | ఇలగందుల నరేష్ కుమార్ | నిర్మల్ | 78 |
| 4 | ఎం శశికుమార్ | రంగారెడ్డి | 72 |
| 5 | ఎన్‌వి శాంతిస్వరూప్ | మేడ్చల్ | 71 |

**ఈసెట్-202లో 90.69 శాతం మంది అర్హత**

ఇంజనీరింగ్, బీఫార్మసీ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈసెట్-2022 ఫలితాల్లో 90.69 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు.

ఈ సెట్ పరీక్షకు 24,055 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 22,001 మంది హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 19,954 మంది (90.69శాతం) మంది అర్హత సాధించారు. మొత్తం 11 బ్రాంచ్‌ల్లో ప్రవేశాల కోసం ఈసెట్-2022 పరీక్షను నిర్వహించారు. ఎంసెట్‌తోపాటు, ఈ సెట్ ర్యాంక్ కార్డులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని.. విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్లు ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

**ఈ సెట్ టాప్-5 ర్యాంకర్ల వివరాలు..**

| ర్యాంక్ | పేరు | జిల్లా | మార్కులు |
|---|---|---|---|
| 1 | జుటూరు నేహ | గుంటూరు | 154.14 |
| 2 | వంటాకు రోహిత్ | విశాఖపట్నం | 153.90 |
| 3 | కల్లం తరుణ్‌కుమార్ రెడ్డి | గుంటూరు | 153.11 |
| 4 | కొత్తపల్లి మహేష్ అంజన్ | మేడ్చల్ | 152.79 |
| 5 | గుంటుపల్లి శ్రీరామ్ | గుంటూరు | 152.78 |



జాతీయ స్థాయిలో జరిగిన గ్రామీణ సహకారబ్యాంకుల సదస్సుకు శుక్రవారం న్యూఢిల్లీలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న హోంమంత్రి అమిత్‌షా

# తగ్గిన ఖరీఫ్ వరి సాగు

≫ ఏడాది ఇదే కాలానికి నాటిన దాని కంటే 3.55 మిలియన్ హెక్టార్లు తక్కువ. జూలై చివరి నాటికి వరి సాగు సాధారణ విస్తీర్ణం మధ్య అంతరం చాలా ఎక్కువగా ఉంది. ఈ అతరం -41.6 శాతంగా నమోదైంది. ఈ సీజన్‌లో వరి సాగు లక్ష్యం 41.31 మిలియన్ హెక్టర్లుగా ఉంది. కానీ నాటిన విస్తీర్ణం 39.17 శాతంతో సాధారణం కూడా చేరుకోలేకపోయింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఈ లోటు మరికొన్ని రోజుల్లో భర్తీ అయ్యే అవకాశం ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మత్రిత్వ శాఖ అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రస్తుతం వరి నాట్ల సమయం ముగియడంతో అ అవకాశం అంతంత మాత్రంగానే కన్పిస్తోంది. దేశంలోనేని తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌ఘడ్, త్రిపుర, అస్సాం, కర్నాటక, మేఘాలయ, హర్యానా, మిజోరాం, ఉత్తరాఖండ్, కాశ్మీర్, సిక్కిం వంటి 17 రాష్ట్రాల నుండి తక్కువగా వరి విస్తీర్ణం నమోదైంది. కాగా వరిని అధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లోని పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఝూర్ఖండ్, మిజోరాం, త్రిపురలో లోటు వర్షపాతం నమోదైంది.

అధికజిల్లాల్లో భారీగాలోటువర్షపాతం రికార్డయింది. మరోవక్క మరికొన్ని ముఖ్యమైన పంటల విస్తీర్ణంలో సైతం వెనుకబడి ఉన్నాయి. ముఖ్యంగా పప్పు దినుసుల విషయానికి వస్తే ఈ ఖరీఫ్ సీజనులో పప్పు ధాన్యాల గరిష్ట విస్తీర్ణం గత ఏడాదితో పోల్చితే 13.5శాతం తగ్గింది. మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో పప్పు ధాన్యాల విస్తీర్ణం అంతంత మాత్రంగానే ఉంది. మరో ముఖ్యమైన ఖరీఫ్ పంట అయిన మొక్కజొన్న విస్తీర్ణం కూడా దాదాదాపు 5 శాతం పడిపోయింది. గత ఏడాదితో పోలిస్తే 1.82 మిలియన్ హెకార్ల విస్తీర్ణం తగ్గింది.

# అభ్యంతరం

≫ తగదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేసిన్ వెలుపలకు కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తోందని ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదు చేశామని తెలంగాణ పేర్కొంది. అనుమతుల్లేని ప్రాజెక్టుల పనులను నిలువరించాలని కృష్ణా బోర్డును కోరింది. పర్యావరణ అనుమతుల్లేవని ప్రాజెక్టుల పనులను నిలువరించాలని కృష్ణా బోర్డును కోరింది. పర్యావరణ అనుమతులు కూడా నిలుపుదల చేయాలని కేంద్ర పర్యావరణ శాఖకు లేఖ రాయాలని కెఆర్ ఎంబీని తెలంగాణ కోరింది. రూల్ కర్వ్స్ ఖరారు కోసం తాము కోరిన సమాచారం ఇవ్వాలని కృష్ణా బోర్డును తెలంగాణ మరోసారికోరింది. తమ విజ్ఞప్తిని కృష్ణా బోర్డు తప్పుగా అర్థం చేసుకుందంటూ ఈఎన్సీ మురళీధర్ మరో లేఖ రాశారు. రూల్ కర్వ్స్ ఖరారు కోసం ఎస్సార్బీసీ,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తదితరాల అనుమతుల వివరాలు తప్పనిసరి అని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఏపీ ప్రభుత్వం ఇప్పటికే అనధికారికంగా పెద్ద మొత్తంలో కృష్ణా నీటిని బేసిన్ వెలుపలకు తరలిస్తోందని... ఏపీ అక్రమ జల తరలింపును ఎత్తి చూపేందుకు ఇది సరైన సమయమని పేర్కొంది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:12/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 865647
2nd Prize Rs.7000/- 20714
3rd Prize Rs.3500/-
41859 46963 50454 53185 60259
84439 90131 96270 97003 99377
4th Prize Rs.200/-
0024 0806 0819 2147 2608 2649 2985
5100 5763 7271
5th Prize Rs.100/-
0722 2106 2585 2827 2839 4633 4787
5341 6004 8596
6th Prize Rs.50/-
0107 1162 2586 3956 5421 7214 9181
0148 1205 2631 4036 5603 7232 9201
0164 1252 2689 4142 5752 7485 9256
0208 1401 2695 4281 5969 7619 9342
0212 1408 3021 4290 6111 7627 9436
0242 1449 3033 4588 6124 7866 9445
0474 1514 3149 4956 6250 8038 9694
0477 1535 3261 4992 6387 8103 9722
0568 1553 3334 5037 6391 8168 9814
0583 1599 3460 5137 6626 8256 9850
0834 1694 3543 5160 6639 8261
0850 1960 3605 5266 6702 8436
0993 1974 3615 5371 6738 8446
1111 2497 3632 5397 6876 8739
1156 2547 3723 5399 7184 9017

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 453596
2nd Prize Rs.7000/- 05580
3rd Prize Rs.3500/-
11429 18311 18482 25167 28797
33668 35755 36788 43186 73977
4th Prize Rs.200/-
0782 2865 3365 3801 4907 6697 6845
7774 7814 8827
5th Prize Rs.100/-
0208 3986 5131 5288 6541 7512 7699
8065 8461 9724
6th Prize Rs.50/-
0296 1933 3508 5115 6480 7540 9128
0621 1979 3676 5214 6627 7558 9141
0687 2100 3812 5295 6690 7559 9163
0817 2152 4069 5367 6821 7605 9207
0820 2183 4106 5371 6839 7640 9295
0841 2245 4131 5402 6893 7812 9315
0904 2253 4182 5475 6930 7854 9423
1212 2268 4423 5572 6969 7989 9572
1261 2639 4528 5800 7068 8217 9792
1303 3079 4596 5805 7070 8219 9846
1410 3205 4636 5917 7216 8250
1426 3334 4640 5951 7325 8455
1618 3338 4682 6174 7348 8913
1665 3491 4751 6240 7395 8971
1830 3506 4791 6404 7411 9000

**ROSA DEER GOLD FRIDAY**
DrawDate on:12/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 739429
2nd Prize Rs.7000/- 90193
3rd Prize Rs.3500/-
11553 13318 40324 43564 51486
67865 74514 80641 85897 89060
4th Prize Rs.200/-
0721 1909 2122 2429 2732 5324 8020
8635 8881 9474
5th Prize Rs.100/-
0371 1066 2331 3338 4639 5684 6558
7023 9383 9806
6th Prize Rs.50/-
0111 1409 2529 4003 5004 6756 8402
0170 1547 2606 4014 5050 6938 8429
0325 1661 2673 4018 5137 7040 8569
0381 1667 2773 4105 5265 7354 8688
0755 1751 2855 4120 5518 7371 8696
0807 1799 2889 4138 5698 7645 8716
0864 1856 3185 4239 5725 7686 9024
1010 1923 3258 4402 5752 7692 9097
1015 2089 3335 4490 5812 7775 9571
1109 2105 3356 4604 5908 7989 9576
1114 2162 3429 4669 5974 7993
1134 2187 3549 4722 6063 8066
1223 2299 3807 4744 6104 8073
1241 2426 3842 4761 6339 8253
1334 2500 3962 4850 6349 8349

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 982764
2nd Prize Rs.7000/- 28350
3rd Prize Rs.3500/-
04989 11546 19757 26775 45425
60437 61823 65499 78004 92041
4th Prize Rs.200/-
0176 1206 1317 1525 2465 3114 5250
5473 6330 9544
5th Prize Rs.100/-
0086 1825 2457 3414 6245 6386 6458
7018 7646 9829
6th Prize Rs.50/-
0021 1502 2837 4459 5589 7788 9120
0091 1684 2841 4529 5707 7825 9124
0506 1730 3000 4562 5809 8001 9375
0544 1852 3042 4578 5897 8047 9568
0667 1980 3049 4682 6009 8081 9731
0813 1985 3273 4710 6184 8156 9743
0839 2055 3464 4914 6263 8174 9862
0899 2063 3632 5006 6293 8250 9866
0910 2128 3634 5095 6442 8268 9943
0912 2175 3665 5215 6645 8346 9969
1195 2182 3704 5264 6657 8465
1257 2185 3736 5334 6892 8760
1302 2197 3910 5363 7127 8854
1389 2346 4171 5546 7567 8934
1493 2551 4319 5583 7584 9054

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:12/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 534572
2nd Prize Rs.7000/- 28497
3rd Prize Rs.3500/-
01410 02030 23915 29986 40592
53290 62005 74431 78119 89746
4th Prize Rs.200/-
2274 2780 3045 4184 4885 5035 7509
8573 9030 9723
5th Prize Rs.100/-
0589 2398 6731 7470 7530 8111 8709
8743 9393 9813
6th Prize Rs.50/-
0498 1897 3979 5297 7081 8128 9260
0583 2260 4101 5370 7098 8330 9473
0829 2281 4401 5456 7105 8447 9478
0891 2542 4486 5495 7288 8529 9486
0939 2544 4619 5589 7314 8665 9598
1007 2609 4651 5618 7318 8713 9646
1049 2630 4656 5752 7492 8754 9671
1237 2774 4735 5776 7632 8763 9691
1345 2887 4742 5876 7750 8951 9880
1404 2933 4795 6032 7799 8988 9997
1456 3002 4927 6205 7817 9057
1496 3093 4998 6260 7870 9191
1502 3271 5126 6432 7898 9203
1782 3663 5144 6503 7959 9225
1853 3731 5169 6793 8122 9242

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 427538
2nd Prize Rs.7000/- 46525
3rd Prize Rs.3500/-
00560 10202 13289 44246 46201
58792 63979 77427 80161 90891
4th Prize Rs.200/-
2072 4383 5584 6687 7154 7178 7619
7740 8164 8177
5th Prize Rs.100/-
0348 2302 2898 3750 4340 4343 4921
5676 5810 8590
6th Prize Rs.50/-
0138 1258 2288 4194 5950 7409 8668
0205 1315 2599 4250 5966 7603 9017
0354 1387 2601 4392 6137 7723 9052
0358 1451 2749 4425 6245 7893 9266
0521 1513 2988 4457 6425 7918 9355
0568 1527 3015 4487 6627 7945 9417
0641 1537 3128 4524 6747 7981 9527
0779 1822 3211 4527 6815 8048 9534
0830 1836 3371 4539 6843 8183 9631
0941 1886 3654 4769 6867 8194 9868
0961 1901 3719 4863 6982 8326
1138 1975 3781 5474 6997 8400
1181 2020 3786 5532 7222 8414
1184 2231 3912 5709 7262 8521
1202 2256 4068 5915 7288 8649

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:12/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 916440
2nd Prize Rs.7000/- 17994
3rd Prize Rs.3500/-
09315 11855 55267 56765 58844
58894 83867 84314 84376 98672
4th Prize Rs.200/-
0297 0994 1644 4360 7079 7531 8649
9144 9416 9878
5th Prize Rs.100/-
0016 0770 1112 1421 3938 4505 5079
5945 9164 9565
6th Prize Rs.50/-
0122 1193 2603 3597 5340 6859 8665
0139 1247 2689 3742 5371 6902 8770
0167 1291 2850 3930 5424 6905 8867
0186 1429 2883 4297 5517 6932 8926
0378 1596 2905 4435 5696 7115 8952
0395 1611 2935 4451 5711 7196 9054
0518 1673 3002 4481 5968 7234 9087
0666 1721 3026 4500 5988 7349 9137
0681 1776 3141 4581 6171 7351 9161
0712 1977 3150 4602 6273 7818 9901
0721 2048 3227 4829 6336 7828
0785 2144 3328 4868 6364 7943
0809 2153 3335 4885 6540 7995
0880 2161 3416 4898 6580 8008
1167 2292 3561 4952 6793 8459

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 176463
2nd Prize Rs.7000/- 88199
3rd Prize Rs.3500/-
01783 06045 08317 69781 74712
75725 89028 91791 91947 95781
4th Prize Rs.200/-
1560 1949 2685 4283 6889 7771 7776
8657 8723 9299
5th Prize Rs.100/-
0055 1126 1369 1984 2164 2225 2414
6933 7591 9659
6th Prize Rs.50/-
0148 2095 4075 5954 6963 8423 9561
0240 2104 4104 6025 7268 8440 9653
0271 2201 4141 6121 7328 8444 9737
0286 2416 4186 6314 7336 8635 9779
0294 2453 4201 6368 7423 8643 9786
0388 3059 4287 6401 7455 8799 9803
0586 3272 4504 6416 7491 8810 9828
0815 3289 4561 6444 7496 8822 9855
1021 3553 4748 6525 7556 8923 9943
1036 3703 4829 6568 7648 8957 9975
1232 3714 4852 6570 7690 9183
1447 3769 5057 6785 7746 9254
1605 3775 5306 6884 7951 9449
1858 3848 5461 6938 8187 9521
1969 4027 5858 6952 8376 9555

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:12/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 649482
2nd Prize Rs.7000/- 35321
3rd Prize Rs.3500/-
09081 37075 37425 39351 49396
51289 58139 63962 79741 93106
4th Prize Rs.200/-
0203 2181 2748 2846 3741 4812 7191
9615 9623 9946
5th Prize Rs.100/-
2569 3396 3502 3991 3993 4438 5226
8591 9065 9660
6th Prize Rs.50/-
0089 1015 3144 4911 6321 7920 8903
0190 1153 3171 4920 6376 7985 9059
0272 1693 3326 5020 6397 8160 9397
0287 1742 3377 5043 6427 8173 9451
0298 1802 3603 5124 6519 8214 9481
0378 1821 3681 5147 6584 8218 9529
0439 1930 3721 5181 6738 8282 9653
0541 1990 3727 5540 7013 8329 9850
0594 2208 3823 5555 7017 8567 9889
0665 2338 3941 5673 7042 8575 9990
0801 2448 4023 6093 7126 8604
0811 2461 4362 6148 7269 8682
0858 2507 4400 6226 7671 8721
0910 2687 4408 6230 7819 8837
0974 2994 4464 6312 7822 8838

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 783300
2nd Prize Rs.7000/- 65284
3rd Prize Rs.3500/-
02473 15115 31343 35456 36472
54818 64146 70135 73410 84644
4th Prize Rs.200/-
2053 2513 4605 5027 5972 6260 6546
7851 8522 9988
5th Prize Rs.100/-
1856 1858 2108 2629 3434 3822 5725
6005 6237 8674
6th Prize Rs.50/-
0006 0757 2484 4068 5516 7812 9397
0039 0775 2521 4140 5541 8102 9413
0109 0943 2815 4161 5668 8153 9529
0145 1111 2816 4288 5789 8167 9533
0187 1534 2937 4497 5911 8191 9565
0209 1637 3084 4561 5997 8366 9605
0251 1723 3182 4614 6085 8388 9608
0266 1738 3221 4664 6138 8468 9687
0281 1751 3233 5052 6163 8629 9839
0401 1894 3444 5072 6552 8823 9892
0467 1914 3527 5141 6565 8898
0594 2022 3637 5285 6760 8932
0629 2322 3789 5325 6811 9218
0703 2399 3794 5470 6991 9275
0719 2451 3896 5515 7285 9308

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:12/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 527970
2nd Prize Rs.7000/- 51840
3rd Prize Rs.3500/-
16745 27626 38513 49358 51241
62953 73146 73833 84710 95928
4th Prize Rs.200/-
0234 1222 1394 1454 3644 7123 7672
8046 9198 9445
5th Prize Rs.100/-
0862 1038 2432 4235 4301 6448 7159
7612 8505 9203
6th Prize Rs.50/-
0123 0932 2863 4811 6566 7862 9567
0162 1031 2867 4833 6906 8303 9590
0199 1039 3065 4994 6931 8387 9617
0255 1325 3455 5026 7076 8692 9623
0376 1864 3571 5357 7147 8720 9687
0393 1871 3867 5386 7268 8783 9719
0468 1928 3876 5473 7311 8863 9731
0483 1986 3901 5507 7313 8878 9892
0506 2195 4003 5571 7485 9111 9914
0537 2376 4126 5594 7619 9282 9998
0569 2385 4130 5726 7622 9311
0673 2411 4454 5992 7739 9317
0684 2569 4629 6202 7760 9373
0710 2807 4677 6272 7790 9437
0921 2826 4721 6341 7834 9516

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 672668
2nd Prize Rs.7000/- 26910
3rd Prize Rs.3500/-
15656 37236 48505 59129 59806
61776 72436 83282 83839 94928
4th Prize Rs.200/-
0228 0336 0584 1592 1669 1770 2526
6104 6897 7561
5th Prize Rs.100/-
1366 3480 5926 6681 7964 8204 8849
9180 9386 9717
6th Prize Rs.50/-
0052 1378 3335 5582 6883 8200 9280
0061 1467 3344 5648 7022 8271 9354
0193 1507 3496 5671 7028 8336 9540
0304 1526 3633 5686 7049 8356 9641
0399 1785 3668 5785 7053 8426 9709
0437 1975 3718 5839 7077 8456 9724
0553 2125 4017 5863 7183 8499 9753
0585 2227 4133 6191 7274 8560 9785
0603 2475 4493 6271 7352 8689 9949
0659 2535 4635 6364 7736 8720 9961
0738 2635 4738 6571 7742 8809
0751 2669 5057 6686 7814 8810
1026 2851 5420 6726 8084 8858
1322 2980 5510 6837 8166 8866
1341 3295 5536 6857 8189 9093

# ఆర్టీసీకి డీజిల్ భారం

≫ ప్రయాణిస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులను ఒక చోట నుంచి మరొక చోటుకు చేరవేయడంతో పాటు కార్గో, ఇతర సేవలను కూడా టీఎస్ ఆర్టీసి అందజేస్తుంది.

రూ.102 బల్క్ యూజర్ మార్కెట్‌లో ఉండటంతో బయట మార్కె ట్‌లో డీజిల్ వాడకం పెరిగింది. దీంతో లీటర్ డీజిల్‌కు రూ.7, బయట మార్కెట్‌లో ఆర్టీసీ బస్ డీజిల్ తీసుకోవడం వల్ల కమీషన్ కింద లీటరుకు మరో నాలుగు రూపాయలు. మొత్తంగా లీటర్ డీజిల్‌కు రూ.12 నష్టం టీఎస్ ఆర్టీసి భరించాల్సి వస్తున్నది. దీని కారణంగా తెలంగాణ ఆర్టీసికి రోజుకు దాదాపు రూ.కోటి వరకు నష్టం చవిచూడాల్సి వస్తున్నది బల్క్ యూజర్ల క్రూడాయిల్ ధరల వల్ల. ప్రతీ ఏటా విపరీతంగా పెరిగిపోతున్న డీజిల్ వినియోగం వల్ల తడిసి మోపుడు అవుతున్న నష్టాల బారి నుంచి తప్పించుకోవడానికి బస్సులకు సీఎన్జీ ఇంధనాన్ని వినియోగించాలని సంస్థ యాజమాన్యం భావించింది.

అయితే, సీఎన్జీ ఇంధనం ఆర్టీసికి అవసర మైన స్థాయిలో అందుబాటులో లేకపో వడంతో ఆ ప్రయత్నం నుంచి విరమించుకుంది. అసలే నష్టాల్లో ఉన్న ఆర్టీసిని ఇలా ఎప్పటికప్పుడు ఇబ్బంది పెట్టడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడతారని ఆర్టీసి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలపై డీజిల్ ధరల పెరుగుదల వల్ల అదనపు భారం పడకుండా ఉండాలంటే ఆర్టీసీకి డీజిల్‌పై రాయితీని ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రచారానికి వెళ్లను

≫ పార్టీ కోసం పనిచేస్తున్నారనన్నారు. గతంలో మంత్రి పదవిని త్యాగం చేశారని, తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని, అలాంటి తనను ఎలా తిట్టిస్తారన్నారు. చుండూరు సభ ఏర్పాటు చేయించిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అద్దంకి దయాకర్‌తో ఎందుకు క్షమాపణలు చెప్పించలేద న్నారు. తనను తిడుతుంటే వద్దని సీనియర్‌లు ఎందుకు వారించ లేదన్నారు. పార్టీలోఉంటూ సొంత పార్టీ నాయకుల పైనే ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నడుస్తుందా అంటూ ప్రశ్నించారు. గతంలో దుబ్బాక, నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున ప్రచారానికి పిలిస్తే వెళ్లానని, కానీ ఇప్పుడు ప్రచారం చేసేందుకు ఆహ్వానం అందలేదన్నారు. పార్టీలో ఐపిఎస్ లాంటి పెద్దలే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తారంటూ సెటైర్ వేశారు. తాము హోంగార్డు, కానిస్టేబుళ్లం అన్నారు. రేవంత్‌తోపాటు ఇతర నాయకులు తనను తిట్టిన విషయాన్ని తన పార్టీమెంటు నియోజకవర్గంలో తనకు తెలియకుండానే ఇతర నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకున్న విషయాన్ని కూడా సోనియా, రాహుల్‌గాంధీ వద్దే తేల్చుకుంటామన్నారు. గత ఎన్నికల్లో తనను ఓడించాలని చూసిన నాయకులను తనకు తెలియకుండానే పార్టీలో ఎలా చేర్చుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎవరెన్ని తిట్టినా తనకేం కాదని అన్నారు. గతంలో నాలుగు పార్టీలు తిరిగి వచ్చిన వాల్లే మళ్లీ పార్టీ మారుతారు కావోచ్చుకానీ, తాను మాత్రం కాంగ్రెస్ వీడనన్నారు. రేవంత్‌రెడ్డిలా తాను కూడా కొండగల్, మల్కాజిగిరి నియోజకవర్గాలో ఇతర పార్టీల్లో ఉండే నాయకులను కాంగ్రెస్ చేర్చుకోలేనా అంటూ ప్రశ్నించారు. సిట్టింగ్ ఎంపిగా తాను ఉన్నప్పుడు గౌరవించాలంటూ రేవంత్‌కు చురకలు అంటించారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మధ్యలో వచ్చిన వాళ్లు మధ్యలోనే పార్టీని విడిచి వెళ్లిపోతారంటూ సెటైర్ వేశారు. దాసోజుశ్రవణ్ లాంటి మంచి నాయకులు కాంగ్రెస్‌ను విడిచిపోవడం పార్టీకి అంత మంచిది కాదన్నారు. కాంగ్రెస్ నుంచి ఒక్కోక్కరు బయటకు వెళ్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, తాను కాంగ్రెస్‌లోనే ఉంటానని స్పష్టం చేశారు.

# ఉగ్ర కలకలం

≫ రానున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని అట్టహాసంగా పురస్కరించుకునేందుకు ప్రజలు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఆగస్టు 15న అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇచ్చింది. ఎక్కువ మంది ఒకచోట గుమికూడద్దని ప్రజలకు తెలిపింది. అయితే దేశంలో కరోనా మహమ్మారి మరోసారి విజృంభిస్తోందని, కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముందస్తు జాగ్రత్తలు, కరోనా నియంత్రణలో భాగంగా అత్యధిక సంఖ్యలో ప్రజలు ఒకే చోట గుమికూడటం మంచిది కాదు. ప్రతి ఒక్కరూ ఆగస్టు 15న కరోనా నిబంధనలను తూచా తప్పకుండా పాటించండి. ఎక్కువ మంది ఒకే ప్రదేశంలో గుమిగూడకుండా ఉండేలా జాగ్రత్త పడండి అని ప్రజలను కోరింది. ఇదిలా ఉంటే ఇండియా గత 24 గంటల్లో 16,561 కొత్త కరోనా కేసులను నమోదు చేసింది. వీటితో దేశంలోని మొత్తం కరోనా కేసులను నమోదు చేసింది.

వీటితో దేశంలోని మొత్తం కరోనా కేసులు 4,42, 23,557కు చేరుకున్నాయి. వాటిలో 1,23,535 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో పాటుగా కేంద్ర హోం మంత్రిత్వశాఖ, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాశాఖలు స్వాతంత్ర్య దినోత్సవం నాడు మొక్కలునాటే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, వాతావరణానికి మొక్కల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన సమావేశాలు నిర్వహించాలని కోరింది.

## రాష్ట్రంలో 476 కొత్త కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు12:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 476 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,28,471పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.

## వారం - వర్జ్యం

13-8-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
విదియ తె.3-15; శతభిషం తె.2-36
వర్జ్యం ఉ.10-35 ల 12-06
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్మహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యవసాయదారులకు సామాన్యం. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**వృషభం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. స్త్రీలకు శ్రేయస్కరం.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు. తాహతుకు మించిన రుణాలు చేస్తారు.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణ సూచన. కళాకారులకు, క్రీడాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** విద్యార్థులకు సానుకూలం. గృహాలకరణ వస్తువులు కొనుగోలు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** చిరు వ్యాపారులకు పోటీ అధికం. సాహిత్య సభలు, సమావేశాలకు హాజరు.

**వృశ్చికం:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** కళాకారులకు ప్రోత్సాహం. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**మకరం:** వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు. నూతన వ్యక్తులతో పరిచయం.

**కుంభం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యం.

**మీనం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## టేబుల్‌టెన్నిస్ క్రీడాకారిణికి పోకిరీల వేధింపులు

### సైబర్‌క్రైం పిఎస్‌లో ఫిర్యాదు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో పోకిరీల వేధింపులు పెరిగి పోయాయి. ఇప్పటివరకు సామాన్యులకే పరిమితమైన వేధింపులు ఇప్పుడు జాతీయ స్థాయి క్రీడాకారులకూ తప్పడం లేదు. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్‌కు కొందరు పోకిరీలు ఇన్‌స్టాగ్రాంలో అసభ్య మెసేజ్‌లు పెడు తూ వేధింపులకు గురిచేయసాగారు. నగరంలోని కాచిగూడకు చెందిన నైనా అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా అనేక పతకాలు అందుకుంది. సోషల్ మీడియాలో ఆమె చురుకుగా వుంటారు. గతంలో ఒకసారి ఆమె ఫేస్ బుక్‌ను కొందరు హ్యాక్ చేయడం సంచలనం రేపింది. ఇన్‌స్టాగ్రాంతో పాటు ట్విటర్ వేదికగా ఆమెపై అసభ్యకరంగా మెసెజ్‌లు పెడుతూ ఇబ్బందులకు గురిచేయ సాగారు. దీనిపై నైనా సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసింది. కాగా ఈ వేధింపులకు శ్రీకాంత్ అనే యువ కుడు కారణమని నైనా కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా గతంలో ఒకసారి శ్రీకాంత్ ఇలాగే వేధింపులకు గురిచేయగా అతనికి కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. తాజాగా అతను మరోసారి వేధించడంతో ఈసారి పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి గాలింపు చేబట్టారు.

## రెండోవిడత గొర్రెల రుణం ఇచ్చేందుకు ఎన్సీడిసి గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గొర్రెల కొనుగోలు నిమిత్తం అవసరమైన రుణం ఇచ్చేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్సీడీసీ) అంగీకరించింది. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి 4,564 కోట్ల రూపాయలు రుణాన్ని మంజూరు చేయనుంది. దీంతో తెలంగాణలో నిలిచిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఊపిరిపోసినట్లయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని గొల్ల, కురుమల వర్గాలకు 3.5 లక్షల గొర్రెల యూనిట్లు అందించేందుకు పశుసంవర్థక శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకుగాను 6,085 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని అంచనా. లబ్దిదారుని వాటా గా 25 శాతం నిధుల వసూళ్ల వేగవంతంగా చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో లబ్దిదారులు యూనిట్‌కు 43,750 రూపాయలకు డిడీలు తీసి అధికారులకు సమర్పించారు. ధరలు పెరిగాయనే నెపంతో గొర్రెల యూనిట్ వ్యయాన్ని 1,75,000 రూపాయలకు పెంచడంతో లబ్దిదారులపై భారీగా భారం పడింది.

## ఎస్ఐ అర్హత పరీక్షల కీ విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆగస్టు ఏడవ తేదీన జరిగిన ఎస్ఐ అర్హత పరీక్షలకు సంబంధించిన కీ ని పోలీసు నియామక మండలి శుక్రవారం విడుదల చేసిం ది. దీనిపై ఎవరైనా అభ్యర్థులకు పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు వుంటే ఆగస్టు 13వ తేదీ ఎనిమిది గంటల నుంచి ఆగస్టు 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు పోలీసు వెబ్ సైట్ ద్వారా తెలపాల్సి వుంటుంది. వ్యక్తిగతంగా ఎలాంటి ఫిర్యాదులను స్వీకరించరని మండలి పేర్కొంది.

## 16న 33 జిల్లాల్లో కవి సమ్మేళనాలు

### తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశానుసారం స్వతంత్ర భారత వజ్రోత్స వాల సందర్భంగా ఈ నెల 16న రాష్ట్రంలోని 33 జిల్లాల్లో అత్యంత ఘనంగా కవి సమ్మేళనాలు స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని రగిలిస్తూ జరగనున్నాయని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ తెలిపారు. శుక్రవారం 33 జిల్లాల డీపీఆర్‌వోలతో సమాచార శాఖ అడిషనల్ డైరక్టర్ నాగయ్య అధ్వర్యంలో రవీంద్రభారతిలో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని, వాటిని వైభవోపేతంగా నిర్వహించుకోవాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని తెలిపారు. 16వ తేదిన అన్ని జిల్లాల్లో సాయంత్రం 6 గంటలకు కవి సమ్మేళనాలు ఎనిర్వహించుకోవాలన్నారు. కవి సమ్మేళనంలో కవితా వస్తువు స్వాతంత్ర్య స్ఫూర్తి- వజ్రోత్సవ దీప్తిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. 33 జిల్లాల కవుల కవితలను సాహిత్య అకాడమీ వజ్రోత్సవ ప్రత్యేక సంచికగా వెలువరిస్తుందని తెలిపారు. 1857 సిపాయిల తిరుగుబాటు దగ్గరనుంచి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్య ప్రకటన వరకు జరిగిన మహోజ్వల ఘట్టాలు కవిత్వ పాదాలై అల్లుకొని అద్భుత ఆవిష్కరణ జరగటం అరుదైన విషయమని జూలూరు పేర్కొన్నారు.

## ట్యాంక్‌బండ్‌పై నేడు ఆజాదీ కా అమృతోత్సవ్ వేడుకలు

### ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఆజాదీగా అమృతోత్సవ్ (స్వాతంత్ర వజ్రోత్స వాలు) పురస్కరించుకుని శనివారం ట్యాంక్‌బండ్‌పై జరగనున్న ప్రత్యేక కార్యక్రమం (ట్రై కలర్ బెలూన్లను గాలిలో ఎగుర వేయడం) నేపథ్యంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ మే రకు సిటీ ట్రాఫిక్ చీఫ్ ఎ.వి రంగనాథ్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో లిబర్టీ నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు.

తెలుగుతల్లి వైపు నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తారు. కర్బలా మైదాన్ నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను డిబిఆర్ మిల్స్, లోయర్ ట్యాంక్‌బండ్ వైపు మళ్లిస్తారు. డిబిఆర్ మిల్స్ వైపు నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను గోశాల, కవాడిగూడ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపు నుంచి అప్పర్ ట్యాంక్‌బండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లిస్తారు.

**పార్కింగ్ కేంద్రాలు**

కాగా ఈ వేడుకలకు వచ్చే సందర్శకులు తెలుగుతల్లి వైపు నుంచి వస్తే వారి వాహనాలు ఎన్టీఆర్ ఘాట్ వద్ద, లిబర్టీ నుంచి వైపు వచ్చే వారు తమ వాహనాలను లోయర్ ట్యాంక్‌బండ్ మార్గంలో, ఆర్టీసీ చౌరస్తా నుంచి వచ్చే వారు తమ వాహనాలను ఎన్టీఆర్ స్టేడియంలో, సికింద్రాబాద్ వైపు నుంచి వచ్చే వారు తమ వాహనా లను బుద్ధ భవన్ వద్ద నిలపాల్సి వుంటుంది. ట్రాఫిక్ ఆంక్షల సమయంలో వాహనదారులు పోలీసులకు సహకరించి, వారి సూచనలను పాటించాలని ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ కోరారు.

## ఎంసెట్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఏకఛత్రాధిపత్యం

### ● 100లోపు 45 ర్యాంకులు సొంతం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2022 ఫలి తాల్లో నారాయణ విద్యా ర్థులు సంచనాలు ఆవిష్కరించారు. తెలం గాణ ఎంసెట్‌లో స్టేట్ 1, 9, 10 ర్యాంకులతో టాప్ 11లో 4 ర్యాంకులను నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ 100లో 30 మరియు అగ్రి, ఫార్మసీ విభాగంలో టాప్ 100లో 15 ర్యాంకులు నారాయణ విద్యార్థులు చేజిక్కించుకున్నారు. తెలంగాణ ఎంసెట్-2022లో స్టేట్ ఫస్ట్ ర్యాంకును కైవసం చేసుకోవటంతోపాటు 11 లోపు 4 ర్యాంకులు,






100 లోపు 45 ర్యాంకులు సాధించి విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆశయాల సాధన ఒక్క నారాయణకు మాత్రమే సాధ్యమని మరోసారి నిరూపించామని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ డైరక్టర్ పి శరణి నారాయణ పేర్కొన్నారు. అలాగే ఇంజనీరింగ్ విభాగంలో 100 లోపు 30 ర్యాంకులు సాధించింది కేవలం నారాయణ విద్యా ప్రణాళిక ద్వారానే సాధించడం జరిగిందని వివరించారు. అగ్రి, ఫార్మసీ విభాగంలో 100 లోపు 15 నారాయణ విద్యార్థులే కావటం అనేది మెడికల్ ప్రోగ్రామ్‌పై నారాయణ విద్యాసంస్థలకు ఉన్న పట్టుని రుజువు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యా సంస్థ ఈ స్థాయి ర్యాంకులు సాధించలేదని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోల్చితే సీటు సాధించే ర్యాంకుల సంఖ్య అత్యధికంగా ఉండటం గమనించాల్సిన విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా కేవలం టాప్ ర్యాంకులను పరమా వధిగా చేసుకొని రూపొందించిన నారా యణ విశిష్ట విద్యా ప్రణా ళిక ద్వారానే ఈ ఘన విజయాలను సాధించ గలిగామని తెలిపారు.

అదేవిధంగా ఎంసెట్ లోనూ నారా యణ విజయప్రస్థానం నిరంతరాయంగా కొనసాగుతోందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంసెట్ ఫలితాల్లో టాప్ ర్యాంకులు సాధిస్తూ తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూనే ఉన్నామని మరియు పోటీ పరీక్షల్లో తమకు పోటీ అనేది లేకుండా నిరంతరంగా శ్రమిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. తమ రెగ్యులర్‌విద్యా ప్రణాళి కలో ప్రతి వారం ఎన్-లెర్న్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఛాప్టర్ వైజ్ ప్రాక్టీస్ టెస్టులు మరియు ఆన్‌లైన్ మాక్ టెస్టులు నిర్వహించడం వల్లనే నారాయణ విద్యార్థులు ఇంతటి ప్రతిభా పాటవాలను ప్రదర్శించగలిగారని తెలిపారు. మరో డైరక్టర్ పి శరణి నారాయణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలను సాధించగడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తో, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, ఎక్స్‌పర్ట్స్ చే రూపొందించిన స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారి టెస్టులు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలిపారు.

## రాష్ట్రాలకు విస్తరిస్తున్న పశువుల లంపీ వైరస్

### ఒక్క రాజస్థాన్‌లోనే 13 వేల పశువులు మృతి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** దేశంలోని పలు రాష్ట్రాలకు లంపీ వ్యాధి వ్యాపించింది. దేశంలోని రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, అండమాన్ నికోబార్, ఉత్తరాఖండ్‌లలోని పశువులు లంపీ అనే చర్మ వ్యాధి విజృంభిస్తోంది. ఒక్క రాజస్తాన్ రాష్ట్రంలోనే ఈ లంపీ బారిన పడి 13 వేల పశువులు మృతి చెందాయి. లంపీ వ్యాధి చెలరేగిపోతుండడంతో అప్రమత్తమైన రాజస్థాన్ ప్రభుత్వం వాటి విషయమై పలు ఆంక్షలు విధించింది. ప్రధానంగా రాష్ట్రంలో పశువుల సంతలపై అక్కడి ప్రభుత్వం నిషేధం విధించింది. రాజస్థాన్‌లో ఇప్పటి వరకూ 2,81,484 పశువులకు లంపీ చర్మ వ్యాధి సోకింది. వీటిలో ఇంత వరకూ 2,41,685 పశువులకు చికిత్స అందించారు. అయితే ఈ నెల 10వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల పశువులు ఈ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోయాయి. లంపీ వైరస్ సోకిన పశువులు జ్వరం బారిన పడతాయి. వాటి చర్మంపై గడ్డలు ఏర్పడతాయని కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత వైరస్ సోకిన పశువులఉ బరువును కోల్పోతాయి. అలాగే పశువుల పాల దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మిగిలిన రాష్ట్రాల్లో కూడా లంపీ వ్యాధి పశువులకు వ్యాపిస్తుండడంతో అప్రమత్తంగా ఉండాలని కేంద్ర పశు సంవర్థక మంత్రిత్వ శాఖ హెచ్చరించింది.

## ఎంసెట్-2022 ఫలితాల్లో శ్రీచైతన్య టాప్

### ఇంజనీరింగ్‌లో టాప్ 10లో 70 శాతం

### అగ్రికల్చర్, ఫార్మసీలో టాప్ 10లో 70 శాతం ర్యాంకులు సొంతం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఎంసెట్-2022 ఫలితాల్లో శ్రీచైతన్య చరిత్ర సృష్టించింది. ఎంసెట్-2022 ఇంజనీరింగ్‌లో టాప్ 10లో 70






శాతం.. అగ్రి, మెడికల్‌లో టాప్ 10లో 70 శాతం ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యయే సాధించి రికార్డ్ సృష్టిం చింది. ఇంజనీరింగ్‌లో నక్కా సాయి దీప్తిక 2వ ర్యాంక్, పోలిశెట్టి కార్తికేయ 3వ ర్యాంక్, పల్లి జలాజాక్షి 4వ ర్యాంక్, మెండ హిమ వంశీ 5వ ర్యాంక్, గండు హరిదీప్ 6వ ర్యాంక్, దయ్యాల జోన్ జోసెఫ్ 7వ ర్యాంక్, పెనికెలపాటి రవి కిషోర్ 8వ ర్యాంక్ సాధించగా.. అగ్రి, మెడికల్‌లో జూటురి నేహ 1వ ర్యాంక్, కల్లాం తరుణ్






కుమార్ రెడ్డి 3వ ర్యాంక్, కొత్తపల్లి మహీత్ అంజాన్ 4వ ర్యాంక్, ముప్వ నివేదిత 6వ ర్యాంక్, ఎంఎస్ తేజస్విని 7వ ర్యాంక్ జీవీఎస్‌వీ శ్రీశశాంక్ 8వ ర్యాంక్, ప్రణీత్‌గంజీ 9వ ర్యాంక్ సాధించారు. ఇంజనీరింగ్‌లో టాప్ 10లోపు 7 ర్యాంకులు, 100 లోపు 56 ర్యాంకులు, అగ్రి, మెడికల్‌లలో టాప్ 10లోపు 7 ర్యాంకులు 100 లోపు 59 ర్యాంకులు శ్రీచైతన్య సాధించి అటు ఇంజనీరింగ్‌లోనైనా ఇటు అగ్రి, మెడికల్‌లోనైనా తనకు తిరుగులేదని చాటింది శ్రీచైతన్య. గత 18 సంవత్సరాలుగా అత్యధిక టాప్ ర్యాంకులు, మార్కులు ఇంజనీరింగ్ మరియు అగ్రి, మెడికల్ రెండు విభాగాల్లోనూ సాధించిన ఏకైక విద్యా సంస్థ శ్రీచైతన్యయే. ఇంతటి ఫలితాలు తమకే సాధ్యమవ్వటానికి ప్రధాన కారణం అనితర సాధ్యమైన ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్నల్ టెస్ట్ పేపర్లు, స్టూడెంట్ టీచర్ వన్ టు వన్ అడాప్షన్ సిస్టమ్‌తో తాము అందిస్తున్న రాజీలేని శిక్షణేనని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ సుష్మ తెలిపారు. పోటీ పరీక్ష ఏదైనా,విధానాలు ఎలా మారినా నంబర్-1గా నిలిచేది తమ విద్యార్థులేనని రాబోయే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో కూడా తమ విజయ పరంపర ఇదే విధంగా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విజేతలను, వారి తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్ రావు అభినందించారు.

## సుప్రీంకోర్టులో వైఎస్ సునీతారెడ్డి పిటిషన్

### వివేకా హత్య కేసుపై సిబిఐ విచారణలో పురోగతి నిల్

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు వ్యవహారం సుప్రీం కోర్టుకు చేరింది. ఈ కేసును విచారిస్తున్న సిబిఐ అధికారులు ఎలాంటి పురోగతి సాధించలేదని పేర్కొంటూ వివేక కుమార్తె వై.ఎస్ సునీత రెడ్డి శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో నిందితులుగా వున్న వారే దర్యాప్తు అధికారులపై కేసులు పెడుతున్నారని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు వెంటనే జోక్యం చేసుకుని విచారణను పర్యవేక్షించాలని ఆమె కోరారు. కాగా సునీత రెడ్డి పిటిషన్‌పై తెలుగు దేశం పార్టీ సోషల్ మీడియా విభాగం కొన్ని పోస్టులు పెట్టింది. అన్న పాలనపై సోదరి ఫిర్యాదు అంటు పేర్కొంది.

## బన్సాల్ సారథ్యంలో బిజెపికే రాష్ట్రంలో అధికారం

### ఒబిసి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్



**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాజ కీ యాల్లో అనుభవజ్ఞులైన సునీల్ బన్సాల్ సార థ్యంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వ స్తుందని ఒబిసి మోర్చా నేషనల్ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెరిక సురేష్ అ న్నారు. బిజెపి రాష్ట్ర రాష్ట్రనైజింగ్ సెక్రటరీగా సునీల్ బన్సాల్‌ను నియ మించిన సందర్భం గా ఢిల్లీలో కలిసి శాలు వాతో సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ సునీల్ బన్సాల్ ఉత్తరప్రదేశ్‌లో అధికారంలోకి రావ డంలో కీలక పాత్ర పోషించారన్నారు. అదే అంకుటిత దీక్ష, అనుభవాన్ని జోడించి తెలంగాణాలోనూ బిజెపి అధికారంలోకి తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నిరంకుశ విధానాలను వ్యతిరేకంగా బిజెపి మాత్రమేపోరాడగలని వివిధ పార్టీల నేతలు బిజెపిలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సిఎం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేంద్రంపై నిందలు

### బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి సమస్యకు కేంద్రాన్ని నిందించడం కంటే సిఎం రాష్ట్రంలో తన పాలనపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి కెసిఆర్‌కు సూచించారు. ఆగస్టు 11న జరిగిన కేబినెట్ సమావేశంలో రాష్ట్ర సమస్యలపై చర్చకంటే కేంద్రాన్ని ముఖ్యమంత్రి తప్పుపట్టారన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా కాలం తరువాత జరిగిన కేబినెట్ సమావేశంలోనరాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన సమస్యలు వచ్చాయన్నారు. కాళేశ్వరంపంప్‌హౌజ్ ముంపు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 82వేల ఉద్యోగాల భర్తీ, ధరణి సమస్యలు, వరదల కారణంగా పంటలు, ఇళ్లకు నష్టం వాటిల్లడం వంటి సమస్యలపై మంత్రి వర్గ సమావేశం పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జ్వరాలు, పెరుగుతున్న కోవిడ్ కేసులు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, ఇతర సమస్యలు విస్మరించబడ్డాయన్నారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని సిఎం ఆసరా పెన్షన్లపై నిర్ణయం తీసుకున్నారని ఇది ఎన్నికల స్టంట్ ఆయన అభివర్ణించారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని సిఎం కెసిఆర్ ఆసరా పెన్షన్‌లపై నిర్ణయం తీసుకున్నారన్నారు. రూ.1.30లక్షల కోట్లతో చేపట్టిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ప్రాజెక్టు పంప్‌హౌజ్‌లకు భారీ నష్టం జరిగినా మంత్రి వర్గం పట్టించుకోలేదన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల మాదిరిగానే మునుగోడులో కూడా టిఆర్ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు.

## తనిఖీలే ప్రారంభం కాలేదు.. కౌన్సెలింగ్ షెడ్యూల్ జారీ

### ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు లేని గుర్తింపు ఈ యేడాది 168 ఇంజనీరింగ్ కాలేజీలకే అనుమతి ఇచ్చిన ఎఐసిటిఇ

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్ కౌన్సె లింగ్‌లో వింత పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు ఇప్పటి వరకు తనిఖీలను ప్రారంభించ లేదు.. వాటికి అనుమతి ఇవ్వలేదు. కానీ ఎంసెట్-2022 ఇంజనీ రింగ్‌కు సంబం ధించిన షెడ్యూల్‌ను జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు జేఎన్‌టీయూ అనుమతి ఇచ్చిన తరువాత ఎంసెట్ కౌన్సె లింగ్‌ను నిర్వహిస్తే విద్యార్థులకు ఇబ్బంది ఉండదు. కానీ ఇప్పటి వరకు కూడా రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపు ఇవ్వడానికి తనిఖీలనే ప్రారంభించ లేదు. కానీ శుక్రవారం ఎంసెట్, ఈ సెట్ ఫలితాలను విడుదల చేసిన నేపథ్యంలో ఈ నెల 21 నుంచి ఎంసెట్ ఇంజనీరింగ్ విభాగం కౌన్సె లింగ్‌ను కొనసాగించడానికి షెడ్యూల్‌ను జారీ చేశారు. 23 నుంచి వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల తనిఖీలను ఈ నెల 23లోగా పూర్తి చేసి వాటికి అనుబంధ గుర్తింపును ఇవ్వాల్సి ఉంటుంది. అఖిల భారత సాంకేతిక విద్యా మం డలి(ఏఐసీటీఈ) రాష్ట్రంలోని 168 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు అను మతి ఇచ్చింది. కాబట్టి జేఎన్‌టీ యూ కూడా ఆయా కాలేజీలకు అను బంధ గుర్తింపును ఇవ్వాల్సి ఉం టుంది. 168 కాలేజీలకు అను బంధ గుర్తింపు ఇవ్వడానికి జేఎన్‌టీయూ 10 రోజుల్లో తనిఖీలను పూర్తి చేయాలి. అంటే రోజుకు కనీసం 16 కాలేజీలను తనిఖీలు చేయాల్సి ఉంటుంది. ఇలా రోజుకు 16 కాలేజీలకు తగ్గకుండా తనిఖీలు చేసి వాటికి అనుబధ గుర్తింపు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలను తనిఖీలు చేయకుండా.. వాటికి గుర్తింపు లేకుండా ఎంసెట్ కౌన్సె లింగ్ షెడ్యూల్‌ను జారీ చేయడం సబబు కాదని తెలంగాణ స్కూల్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ ప్రశ్నించారు. కాలేజీల తనిఖీలు, గుర్తింపు పూర్తి చేసిన అనంతరమే కౌన్సె లింగ్ షెడ్యూల్‌ను జారీ చేయాలన్నారు.

## ధరల పెరుగుదలపై 17 నుంచి నిరసన కార్యక్రమాలు


### ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ధరల పెరుగుదలపై ఆగస్టు 17వ తేది నుంచి 23వ తేది వరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మండీలు, రిటైల్ మార్కెట్లు ప్రదేశాలలో ధరల పెరుగుదలపై ర్యాలీలు, నిరసనలు చేపట్టనున్నట్లు ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఏలేటీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బక్క జడ్సన్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల్లో ధరల పెరుగుదలపై చర్చలు నిర్వహిస్తామన్నారు. ఏఐసిసి ఆధ్వర్యంలో ఆగస్టు 28న ఢిల్లీలోని రాంలీలా గ్రౌండ్స్‌లో నిరసన ర్యాలీ ఉంటుందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది కాంగ్రెస్ నాయకులు ప్రాణాలు అర్పించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఎన్నో ప్రణాళికలు అమలు చేసి శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మిస్తే, ప్రస్తుతం బిజెపి పాలకులు వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. 70 సంవత్సరాలు కాంగ్రెస్ నేతలు కష్టపడి నిర్మించి, కోట్లాది మందికి ఉపాధి చూపించిన, దేశ సపంద సృష్టిస్తే మోడి పది సంవత్సరాలలో దేశ ప్రతిష్టను దిగజార్చి, ప్రజా సంపదనంతా దోపిడి దారులకు దోచిపెడుతుందన్నారు.

## తప్పుడు పాస్‌పోర్టుతో దేశంలో నివాసం.. పైగా డ్రగ్స్ విక్రయం

### నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు చిక్కిన నైజీరియన్ నేరగాడు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తప్పుడు పాస్‌పోర్టులతో భారత్‌లో అక్రమంగా వుంటూ మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న మరో నైజీరియా నేరగాడు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులకు దొరికి పోయాడు. ఈ సందర్భంగా పట్టుబడ్డ నైజీరియన్ నేరగాడి నుంచి ఎండిఎంఎ డ్రగ్స్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, నాలుగు వేల రూపాయల నగదును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్ర శుక్రవారం మీడియాకు వెల్లడించారు. నైజీరి యాకు చెందిన ఒసిగ్వె చుక్వెమెక జేమ్స్ ఊరఫ్ అలంజోమసిచుక్వె (37) ఓ డ్రగ్స్ స్మగ్లర్. భారత్‌లో కొంత కాలంగా ఇతను అక్రమంగా వుంటూ డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పా ల్పడుతున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో మకాం వేసిన ఇతని అసలు పేరు ఒసిగ్వె చుక్వెమెక. ఈ పేరిట ఇతనికి నైజీరియా దేశం నుంచి పాస్‌పోర్టు వుంది. ఇదే సమ యంలో ఇతను అలంజోమసిచుక్వె పేరిట నైజీరియా దేశం నుంచి తప్పుడు పాస్‌పోర్టును పొందాడు. అవసరాన్నిబట్టి రెండింటిని ఇతను చలామణి చేయసాగాడు. గత ఏడాది నవంబర్ తొమ్మిదవ తేదీన ఇతను హైదరాబాద్‌కు అలంజోమసిచుక్వె పేరిట గల తప్పుడు పాస్‌పోర్టుతో వచ్చాడు. ఈ తప్పుడు పాస్‌పోర్టుకు సంబంధించిన వీసా గత ఏప్రిల్ నెల ఆరవ తేదీన ముగిసింది. గత మార్చి నెలలో ఇతన్ని గోవా పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేయగా అక్కడి పోలీసులకు తన పేరు అలంజోమసిచు క్వెగా చెప్పుకున్నాడు. ఈ సందర్భంగా ఇతను తన వద్ద వున్న తప్పుడు పాస్‌పోర్టును అక్కడి పోలీసులకు చూపించి అరెస్టయ్యాడు. ఆ కేసులో అక్కడి నుంచి బెయిలుపై విడుదలయ్యాక హైదరాబాద్‌లోని రాంకోఠి ప్రాంతానికి మకాం మార్చిన ఇతను తరచూ గోవా వెళుతూ ఎండిఎంఎ డ్రగ్స్‌ను తక్కువ ధరకు కొంటూ వాటిని హైదరాబాద్ లో తనకు తెలిసిన వారికి ఎక్కువ ధరకు అమ్మసాగాడు. కాగా ఇతనిపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, సిసిఎస్ పోలీసులు పక్కా సమాచారంతో శు క్రవారం ఉదయం రాంకోఠి వద్ద పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇతని వద్ద 30 గ్రాముల ఎండిఎంఎ మాదకద్రవ్యంతో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, ఖతార్, కెమన్ ఐ స్లాండ్స్ దేశాలకు చెందిన రెండు కరెన్సీ డాలర్లు, భారత కరెన్సీ నాలుగు వేల రూపాయలు లభించాయి. పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం నారాయ ణగూడ పోలీసులకు అప్పగించారు. సమావేశంలో అబిడ్స్ ఏసిపితో పాటు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు పాల్గొన్నారు.



పట్టుబడిన నైజీరియన్ డ్రగ్స్ స్మగ్లర్ వద్ద లభించిన తప్పుడు పాస్‌పోర్టును మీడియాకు చూపుతున్న సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్‌చంద్ర

# ఎన్‌బికె 108 సమాచారం




'నటసింహ' నందమూరి బాలకృష్ణ, డబుల్‌బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి తొలిసారిగా తొలిసారిగా జతకడుతున్న క్రేజీ కాంబినేషన్‌కు సర్వం సిద్ధమైంది.. ఎన్‌బికె 108 వర్కింగ్ టైటిల్‌తో ఈచిత్రాన్ని బాలకృష్ణ పుట్టినరోజున అధికారికంగా ప్రకటించారు.. ఈ క్రేజీ ప్రాజెక్టును షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీ బడ్జెటంతో నిర్మించనున్నారు. ఈచిత్రానికి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నారు.. షైన్‌స్క్రీన్స్ నిర్మాణంలో బాలకృష్ణ, అనిల్ రావిపూడి, థమన్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రమిది.. ఈ సందర్భంగా త్వరలో బాంబార్డింగ్.. అంటూ ప్రాజెక్టు షూటింగ్ ప్రారంభించటానికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు.. మాస్ పల్స్ తెలిసిన దర్శకుడు అనిల్ రావిపూడి బాలకృష్ణకోసం విభిన్నమైన మాస్ స్క్రిప్టును సిద్ధం చేశారు.. ఇందులో బాలయ్య మునుపెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు..

# టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఆహ్వానం



'దర్శకధీరుడు' రాజమౌళి మరో అరుదైన ఖ్యాతిని దక్కించుకున్నారు. ప్రఖ్యాత టొరంటో ఫిల్మ్ ఫెస్టివల్‌లో తెలుగు సినిమా గురించి తన సినీ కెరీర్ గురించి రాజమౌళి ప్రసంగించటానికి ఆహ్వానం అందుకున్నారు. కెనడాలో ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనుంది. దీనికి ప్రపంచ వ్యాప్తంగా టాప్‌క్లాస్ టెక్నీషియన్లు హాజరుకానున్నారు.. ప్రస్తుతం భారతీయ సాంకేతిక నిపుణుడి కేటగిరీలో ఆహ్వానం అందుకున్న ఏకైక వ్యక్తిగా నిలిచారు.

# నా కల ఫలించింది: విష్



పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సౌత్ బ్రేకింగ్ డైరెక్టర్ పూరీజగన్నాథ్ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు లైగర్. ఈనెల 25న విడుదల కాబోతోంది.. మైక్ టైసన్ ఈచిత్రంతో ఇండియన్ సినిమాలో ఎంట్రీ ఇస్తు న్నారు.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఉన్నాయి.. ఈసందర్భంగా ఇందులో విలన్ పాత్రలో నటించిన నటుడు విష్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాట ల్లోనే.. పూరిగారిని కలవక ముందే ఆయన సినిమాలకు అడిక్ట్ అయ్యాను.. కాలేజ్ ఎగ్గొట్టి సినిమాలు చూస్తుండే వాడిని..నా మార్షల్ ఆర్ట్స్ వీడియోలు చూసి నన్ను పిలిచారు.. 2015లో ఆయన్ని కలిశా... అపుడు లైగర్ ప్రాజెక్టు చేద్దామని టచ్‌లో ఉందామని చెప్పారు.. ఆయ న మెహబూబా, ఇస్మార్ట్‌శంకర్, రొమాంటిక్ చిత్రాలు చేశాను.. ఎట్టకేలకు లైగర్‌తోనా కల నిజ మైంది. పూరిగారు విజయ్‌దేవరకొండ, రమ్యకృష్ణ, మైక్ టైసన్, ఒక డ్రీం కాంబినేషన్..చాలా అదృష్టంగా భావి స్తున్నా. చాలా కాలంగా మార్షల్ ఆర్ట్స్‌లో ఉన్నా.. నిరంతర శ్రమ ఉంటుంది.. అలాగే నటనపై కూడ చాలా హోం వర్క్‌చేశా... ఇపుడు లైగర్ లాంటి పాన్‌ఇండియా మూవీలో చేయటం గొప్ప సంతోషాన్ని ఇచ్చింది.. ఈచిత్రంలో చాలా అహంకారిగల ఫైటర్ రోల్ చేస్తున్నా.. విజయ్ నా పాత్రల మధ్య శత్రుత్వం ఏమిటనేది సినిమాచూస్తే తెలుస్తుంది.. ఈచిత్రం స్పోర్ట్స్ డ్రామా కాదు.. లైగర్ పక్కా మాస్ మసాలా యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్..ఇంటర్ తర్వాత ఇండస్ట్రీకి వచ్చా.. ఈప్రయాణం అంత తేలికగా జరగలేదు.. చాలా ఎత్తుపల్లాలు చూశాను.. కానీ నా ఈ జర్నీని ఎంజాయ్ చేశాను.. నేను సింపతీ కోరుకోను.. అయితే కష్టపడి వచ్చాను. కాబట్టి ఎవరైనా ప్రతిభ ఉండి, హార్డ్‌వర్క్ చేస్తున్నవారిని ప్రోత్సహించాలనుకుంటాను.




# 'ప్రేక్షకులకు పాదాభివందనం'

దుల్కర్ సల్మాన్, మృణాళ్ ఠాకూర్ నటించిన తాజా చిత్రం సీతారామం.. ఇందులో రష్మిక మందన్న కీలకపాత్రలో నటించింది.. వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై ప్రముఖ నిర్మాత అశ్వినీదత్ ఈచిత్రాన్ని నిర్మించారు.. హనురాఘవపూడి దర్శకత్వం వహించారు.. ఈనెల 5న ఈచిత్రం విడుదలైన హిట్ టాక్ సొంతం చేసుకుంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియా సమావేశం నిర్వహించింది.. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ హీరో అక్కినేని నాగార్జున మాటాడుతూ, అశ్వినీదత్‌గారు అద్భుతమైన సినిమాలను నిర్మించారని అన్నారు.. సీతారామం చూసి చాలా జలసీ ఫీలయ్యానని అన్నారు.. తనకు రావాల్సి రోల్ దుల్కర్‌కి వెళ్లిందని (నవ్వుతూ)అన్నారు.. గీతాంజలి, సంతోషం, మన్మథుడు రోజులు గుర్తుకొచ్చాయన్నారు..



. సీతారామం విజయం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రొమాన్స్ మళ్లీ తెరపైకి వచ్చిందన్నారు.. దర్శకుడు ఈచిత్రాన్ని చాలా అద్భుతంగా తెరకెక్కించారని అన్నారు.. ఈచిత్రాన్ని ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులు మరోసారి కృతజ్ఞతలు అని అన్నారు. దుల్కర్‌సల్మాన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు హను రాఘవపూడి, నిర్మాత అశ్వనీదత్, ఎన్వీ ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# మాస్ ట్రీట్.. కోకా.2.0

విజయ్ దేవరకొండ తాజా పాన్‌ఇండియా మూవీ లైగర్.. ఈచిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈచిత్రం ఈనెల25న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈచిత్రంలో అనన్యపాండే హీరోయిన్‌గా నటిస్తోంది.. పూరి కనెక్ట్స్ , ధర్మప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి..




ఈచిత్రం నుంచి ఇటీవల విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.. కాగా తాజాగా శుక్రవారం ఈ మూవీ నుంచి కోకా 2.0 అనే పల్లవితో సాగే సెలబ్రేషన్ వీడియో సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు.. భాస్కరభట్ల సాహిత్యం అందించి ఈ మాస్ బిట్ సాంగ్‌ను రామ్ మిరియాల, గీత మాధురి ఆలపించారు.. విజువల్‌గా అదిరిపోవటంతో ఈసినిమాపై మరింత ఆసక్తి పెంచేసింది.. మంచి వ్యూస్‌తో సాంగ్ సాగుతోందని మేకర్స్ ప్రకటించారు..

# వరలక్ష్మీశరత్ కుమార్ టైటిల్ రోల్



సుమంత్ సైలేంద్ర, మేఘా ఆకాష్ జంటగా లంకా శశిధర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న చిత్రం ' ఓం శ్రీ కనకదుర్గ' ఈచిత్రం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి.. నెక్స్‌జెన్ పిక్చర్స్ పతాకంపై లంక ఫణిధర్ సమర్పిస్తున్నారు.. ఫిలింనగర్ దైవసన్నిధానంలో జరిగింది. ఈచిత్రంలో గాడెస్ కనకదుర్గగా వరలక్ష్మీశరత్‌కుమార్ నటించటం విశేషం...ముఖ్యఅతిథులుగా అంబికాకృష్ణ, డిఎస్‌రావు, సైలేంద్రబాబు, మురళీమోహన్, గోపీ ఆచంట, రాము ప్రసాద్, శ్రీధర్‌రెడ్డి, శివశక్తి దత్త నరసింహరాజు, డాక్టర్ ప్రదీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.. అనంతరం నిర్మాత స్క్రిప్టు అందించగా, అంబికా కృష్ణ హీరో హీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. నిర్మాత డిఎస్ రావు కెమెరా స్విచ్చాన్ చేశారు.. డైరెక్టర్ అసోసియేషన్ కాశీ విశ్వనాథ్ గౌరవ దర్శకత్వం వహించారు.. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా తెరకెక్కిస్తున్నారని అన్నారు. చాలా ముఖ్యమైన పాత్రను ఇందులో చేస్తున్నానని, మంచి టైటిల్‌తో మంచి మనసు ఉన్న మనుషులతో వస్తున్న ఈచిత్రం యూనిట్ అందరికీ మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర నిర్మాత, దర్శకుడు లంకా శశిధర్ మాట్లాడుతూ, ఇది తన తొలిచిత్రమన్నారు. భారీ గ్రాఫిక్స్‌తో లవ్ ఎంటర్‌టైనర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోందన్నారు.. క్రియేటివ్ హెడ్ లంకా శివశంకర్ ప్రసాద్, లంకా ఫణిధర్, డాక్టర్ ప్రదీప్ జోషి, హీరో సుమంత్ సైలేంద్ర, హీరోయిన్ మేఘా ఆకాష్ నరేష్ అమరనేని, హర శ్రీనివాస్, చిత్ విజయ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# 'దిల్ వాలా' చిత్రం ప్రారంభం

హిట్ చిత్రాల దర్శకుడు వీరభద్రం చౌదరి దర్శకత్వంలోనరేష్ అగస్త్య హీరోగా డెక్కన్ డ్రీమ్ వర్క్సన్స బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం దిల్ వాలా.. ఈచిత్రాన్ని నభిషేక్,తూము నర్సింహం పటేల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలు శుక్రవారం జరిగాయి.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. హీరో అల్లరి నరేష్ స్క్రిప్టును అందించారు. నటుడు ఆలీ కెమెరా స్విచ్చాన్‌చేశారు. అనంతరం దర్శకుడు వీరభద్రం మాట్లాడారు.. నేను



కథ చెప్పగానే అంగీకరించిన నరేష్ అగస్త్యకు థాంక్స్ అన్నారు.. శ్వేత అవస్తి మంచి నటి అన్నారు. మెరిసేమెరిసే సినిమా చూసి శ్వేతను ఈచిత్రంలో హీరోయిన్‌గా ఎంపిక చేశామని అన్నారు.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.. అందరూ మంచి టెక్నీషియన్లు ఈ సినిమాకు పనిచేస్తున్నారని, ఇందులో కీలక పాత్రలో రాజేంద్రప్రసాద్‌గారు నటిస్తున్నారని తెలిపారు.. సెప్టెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ స్టార్టకానుందని, శరవేగంగా పూర్తిచేసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామన్నారు. అందరూ ఈచిత్రాన్ని సక్సెస్ చేస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నరేష్ అగస్త్య, నిర్మాత నభిషేక్ , శ్వేత అవస్తి, ఆలీ రాజా మాట్లాడారు.

# హిస్టరీ వర్సెస్ మైథాలజీ

నిఖిల్ తాజా చిత్రం 'కార్తికేయ-2'... పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై ఈచిత్రం రూపొందుతోంది.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు.. కార్తికేయకు సీక్వెల్‌గా టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. .ఆగస్టు 13న ఈచిత్రం థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈ సందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో మాట్లాడారు



చందు మొండేటి గారి లైన్ చెప్పిన తర్వాత పార్ట్1 కంటే బాగుండాలని చెప్పటంతో 2016లో చందు ఈ కథ చెబితే 2022లో రిలీజ్ అవుతోంది.. పాండమిక్ కారణంగా లేట్ అవ్వటంతో రెండున్నర సంవత్సరాల తర్వాత సినిమా రాబోతోంది.. ఇందులో నేను ఒక ఫుల్‌టైం డాక్టర్‌గా పార్ట్‌టైం డిటెక్టివ్‌గా నటిస్తున్నాను.. ఎక్కడైనా ఏదైనా ప్రాబ్లమ్ ఉంటే దాన్ని అడ్వెంచర్ చేయటానికి వెళ్లేక్యా ర్టర్‌లో నటిస్తున్నాను. ఈ మూవీ హిస్టరీ వర్సెస్ మైథాలజీగా తీయటం జరిగింది.. ప్రతి సీన్‌కు ఒక మీనింగ్ ఉంటుంది. మిస్టరీ సస్పెన్స్ థ్రిల్లింగ్‌గా ఉంటుంది.. దేవుడు ఉన్నాడా.. లేదా అనే వారికి ఈ సినిమా నచ్చుతుంది.. దేవుడంటే ఏంటి అనేది ఈ చిత్రంలో చూపించటం జరిగింది.. కొన్ని సీన్స్ కొండల్లో చేయటం జరి గింది.. చాలా మంది కొండల్లో అంటే గ్రాఫిక్స్ పెడతారు. కానీ మేం పాండమిక్‌కు ముందు పాండమిక్‌కు తర్వాత కూడ వెళ్లి కొండల్లోనే రియల్‌గా వెళ్లి చేయటం జరిగింది.. మూవీ కొత్త నార్త్ ఇండియాలో జరుగుతుంది.. కాబట్టి అను పమ్‌ఖేర్ గారిని తీసుకోవటం జరిగింది.. ఆయన చాలా గ్రేట్ పర్సన్.. ఆయనతో నేను చేస్తున్న కొన్ని సీన్స్ అంటే భయమేసింది.. ఆయన చాలా పెద్ద యాక్టర్ అయిన ఆకూడ ఎటువంటి ఇబ్బంది పడకుండా నార్మల్‌గానే యాక్ట్ చేయటం జరిగింది.. ఇందులో అనుపమ పరమేశ్వరన్‌ను ఎపుడు చూడని విధంగా ఈసినిమాలో చూస్తారు.. తను ఎక్సలెంట్ యాక్ట్రెస్.. ఇందులో నటించిన వారందరూ ఎంతో డెడికేటెడ్‌గా నటించారు.. అడ్వెంచర్ కథలైన టిన్‌టిన్ బుక్స్ అంటే చాలా ఇష్టం.. చందుకూ కూడ చాలా ఇష్టం.. ఈ బుక్స్‌ను నేను బాగా చదివేవాడిని.. ఈ మూవీని అన్ని భాషల్లోకి డబ్ చేస్తున్నాం.. వేరే లాంగ్వేజెస్‌లో రిలీజ్ అవ్వటం ఇదే నా మొదటి సినిమా. కాల భైరవ చాలా మంచి సంగీతం అందించారు. ప్రస్తుతం విలన్ క్యారెక్టర్ అనేది మర్చిపో వాల్సిందే.. ఎందుకంటే బ్యాట్స్‌మెన్ మూవీ తీసుకుంటే అందులో హీరో, విలన్‌కు ఇద్దరికీ ఈక్వల్ క్యారెక్టర్లు ఉంటాయి.. కాబట్టి మంచి క్యారెక్టర్లు వస్తే తప్పకుండా చేస్తాను.. నా కెరీర్ స్లోగా పైకి వెళుతుంది తప్ప ఇప్పటి వరకు డౌన్ కాలేదు.. ప్రస్తుతం నేను హ్యాపీగా ఉన్నాను.

# 'బేబీ' మూవీ డబ్బింగ్ స్టార్ట

యువ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం బేబీ... ఈచిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్‌కెఎన్, దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. సాయిరాజేష్



దర్శకత్వం వహిస్తున్నారు.. విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కీలకపాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈసినిమా డబ్బింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు.. న్యూఏజ్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోంది.. బేబీ మూవీ చిత్రీకరణ తుదిదశలో ఉంది. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ మొదలుపెట్టారు. త్వరలో సినిమాను విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# శరణ్‌కుమార్ 'మిస్టర్ కింగ్'



గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత, సుప్రసిద్ధ దర్శకు రాలు దివంగత విజయనిర్మల మనుమడు శరణ్ కుమార్ హీరోగా పరిచయం అవుతున్నారు.. సీనియర్ నటుడు నరేష్ అల్లుడు శరణ్‌కుమార్ హీరోగా మిస్టర్ కింగ్ చిత్రం తెరకెక్కుతోంది.. ఈ చిత్రాన్నిహన్విక క్రియేషన్స్ పతాకంపై బిఎన్ రావు నిర్మిస్తున్నారు.. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు.. మెలోడీ బ్రహ్మ మణిశర్మ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సిన్ని సిన్ని పాట లిరికల్ వీడియోను యూనిట్ విడుదల చేసింది.. వినగానే ఆకట్టు కునే క్యాచీ ట్యూన్‌తో ఈ పాటను యూత్‌ఫుల్ నెంబర్‌గా మణిశర్మ అం దించారు.. క్రేజీ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా ఆలపించారు.. భాస్కరభట్ల సాహిత్యం అం దించారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

# జనగణమన ఖ్యాతి ఖండాంతరాలకు..



జాతీయ గీతం.. పాడినా, విన్నా దేశభక్తి ఉప్పొంగుతుంది. అలాంటి దీన్ని ఏకధాటిగా ఏడు గంటలపాటు ఆలపించింది అర్చన. జనగణమనకు ప్రపంచ ఖ్యాతి దక్కేలా చేయడమే తన ఉద్దేశమంటోంది. ఇంతకీ ఆమెవరో చదివేయండి.

అర్చన పండుగది కరీంనగర్. ప్రైవేటు పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్. చిన్నప్పట్నుంచీ జాతీయగీతాన్ని ఆలపించడమంటే చాలా ఇష్టం. లయబద్ధంగా పాడుతోంటే టీచర్లు పొగిడేవారు. అలా దానిపై ఆసక్తి పెరిగింది. ఈ క్రమంలోనే దాని గురించి తెలుసుకుంటే.. మొత్తం అయిదు చరణాలున్నాయని తెలిసింది. మనం పాడేదేమో ఒక్క చరణమే! చాలామందికి ఈ విషయం తెలియకపోవడమూ గమనించింది. ఈ విషయాన్ని అందరికీ తెలియజేయాలనుకుంది. ఇప్పటికీ ఎక్కడ జాతీయ గీతం ఆలపించే అవకాశమొచ్చినా వదులు కోదు. తన దేశభక్తిని చాటే సాధనంగా భావిస్తుంది. విదేశీ సందర్శన, అక్కడి సంప్రదాయాలను తెలుసుకోవడమంటే ఆసక్తి. కొన్ని దేశాలు వారి జాతీయ గీతానికిచ్చే గౌరవం ఆశ్చర్యపరిచింది. ఆలాపన సమయంలో వాళ్లు కఠిన నియమాలు పాటిస్తారు. మన దగ్గర కొందరిలో అది కొరవడటం బాధనిపించేది. అందుకే తన విద్యార్థుల్లో వీటిపై అవగాహన కల్పిస్తుంది. తనకు ఎప్పట్నుంచో జాతీయగీతాన్ని విశ్వవ్యాప్తం చేయాలనే కోరిక. ఈ దేశాల్ని చూశాక మరింత ఎక్కువైంది. అందుకు గిన్నిస్ బుక్ రికార్డు మార్గమని నిబంధనలు తెలుసుకుంది. ఐదు చరణాలనూ కలిపి 5.20 నిమిషాల్లో పూర్తి చేయాలి. 75 సార్లు పాడటానికి ఏడు గంటలు. లాక్‌డౌన్‌లో కావాల్సినంత సమయమూ దొరికింది. శ్వాసపై దృష్టిపెడుతూ సాధన చేసింది. ఆ సమయంలో కరోనా బారిన పడ్డా, ఊపిరితిత్తులు ఇన్‌ఫెక్షన్‌కు గురైనా.. కొనసాగించింది. లండన్‌లోని సంస్థ 40 వినతులు పంపాక అంగీకరించారు. అయితే తన సొంత జిల్లాలోనే కార్యక్రమం నిర్వహించాలని కోరింది. కరీంనగర్‌లో ఆజాదీకీ అమృత్ మహోత్సవాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 6.30 గం. వరకు ఏకబిగిన 7గం.లపాటు జాతీయ గీతాన్ని ఆలపించింది. నా కల నేటికి నెరవేరింది. పిల్లల్లో విద్యార్థి దశ నుంచే దేశ భక్తి భావాలను పెంపొందించాలి. యువతలో మన దేశ చరిత్రపై అవగాహన కల్పించాలి. ఇది వేలమంది వీరుల పోరాట ఫలం. ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పాఠ్యాంశాలకే పరిమితమవొద్దన్నది నా ఆశ. భవిష్యత్‌లోనూ ఆ దిశగా కార్యక్రమాలు చేస్తా'. ❑

# సౌందర్య సాధనం గుమ్మడి



వీరే వీరే గుమ్మడి పండు వీరి పేరేమీ అన్న ఆట ఆడని వారు.. గుమ్మడి కాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నారట అనే సామెత వాడని వారూ తెలుగునాట ఉండరు. మరి మనం ఇంతగా తలుచుకునే గుమ్మడి ఆరోగ్యానికి మహా మంచిది తెలుసా? సంపెంగ రంగులో అందంగా ఉండే గుమ్మడి కాయలో ఏమేం లాభాలున్నాయంటే..

▸ ఇందులో విటమిన్లు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, జింక్, మెగ్నీషియం, సోడియం, పీచు పుష్కలంగా ఉన్నందున మంచి పోషకాహారం.

▸ గుమ్మడి శరీరానికి శక్తినివ్వడమే గాక రక్తంలో చేరిన మలినాలను బయటకు పంపుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది రక్తప్రసరణ సాఫీగా ఉండేలా చేస్తుంది. బీపీని నివారిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ని హరిస్తుంది. హృద్రోగాలను అరికడుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

▸ గుమ్మడి తినడం వల్ల జీర్ణప్రక్రియ మెరుగుపడుతుంది. మలబద్ధకం నుంచి బయట పడొచ్చు. ఇందులోని ఎ-విటమిన్ కళ్లకెంతో మంచిది.

▸ శరీర బరువు తగ్గించుకోవడానికి నానా యాతన పడినా ఫలితం మాత్రం లేదంటూ కొందరు మహిళలు బాధపడుతుంటారు. అలాంటివారు ఆహారంలో గుమ్మడి ఉండేలా చూసుకోండి. అది బరువు తగ్గకుండా, పెరగకుండా సమంగా ఉండేలా చేస్తుంది.

▸ మధుమేహంతో యాతన పడుతున్న వాళ్లకి గుమ్మడి ఔషధంలా పని చేస్తుంది. ▸ వ్యాయామం చేసిన తర్వాత కొన్ని గుమ్మడి గింజలు తినడం వల్ల అలసట తీరుతుంది. ప్రమాదవశాత్తూ గాయపడిన లేదా అనారోగ్య కారణంతో బలహీనంగా అయినవారు గుమ్మడి గింజలు తినడం వల్ల త్వరగా కోలుకోవచ్చు. ఈ గింజలు రోజూ కొన్ని తినడం ఆరోగ్య లక్షణం. శరీరంలో అన్ని భాగాలకూ విటమిన్లూ, ప్రొటీన్లూ అందుతాయి. ❑

# రుచిగా ఇడ్లీ బజ్జీ



ఉదయం అల్పాహారంలో చాలామంది ఇడ్లీ తింటారు. సాయంకాలంపూట స్నాక్స్‌లా బజ్జీల్లాంటివి ఇష్టపడుతుంటారు. అయితే ఈ రెండింటినీ కలిపి తింటే ఎలా ఉంటుంది? ఇడ్లీ బజ్జీలా చాలా రుచిగా ఉంటుంది. ఇడ్లీతో కూడా బజ్జీలు వేసుకోవచ్చు. ఒక్కోసారి ఇడ్లీలు మిగిలితుంటాయి. అలాంటి సమయంలో ఇలా ట్రై చేసి చూడండి.

**కావాల్సినవి :** ఇడ్లీలు -నాలుగు (నిలువుగా ముక్కలుగా కోసి పెట్టుకోవాలి), శనగపిండి అయిదు చెంచాలు, బియ్యపిండి-రెండు చెంచాలు, ఉప్పు- తగినంత, కారం, జీలకర్ర పొడి, వాము - అర చెంచా చొప్పున వంటసోడా-చిటికెడు, నూనె-వేయించడానికి సరిపడా

**తయారీ** : గిన్నెలో శనగపిండి, బియ్యపిండి, ఉప్పు, కారం, వాము, జీలకర్ర పొడి, వంటసోడా వేసి, తగినన్ని నీళ్లు పోసి బజ్జీ పిండిలా కలిపి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ వెలిగించి కడాయి పెట్టి నూనె పోయాలి. ఇది వేడయ్యాక ఇడ్లీ ముక్కలను బజ్జీ పిండిలో ముంచి కాగుతున్న నూనెలో వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. టేస్టీ ఇడ్లీ బజ్జీలు రెడీ. వీటిని టొమాటో సాస్‌తో తింటే చాలా బాగుంటాయి. ❑

# ఈ కాలంలో ఇమ్యూనిటీ పెరగాలంటే..

కాలం మారు తున్న కొద్దీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లు మన శరీరంపై దాడి చేస్తుంటాయి. వాటిని సమర్థంగా ఎదుర్కోవాలంటే రోగనిరోధక వ్యవస్థను దృఢంగా ఉంచుకోవాలి. ఈ క్రమంలోనే ఆయా కాలాల్లో లభించే పండ్లు, కాయగూరలు తీసుకోవడంతో పాటు ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేర్పులు చేసుకోవడం అవసరం అంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఈ చిటపట చినుకుల కాలంలో ఏయే పదార్థాలు తీసుకోవాలి. ఫలితంగా ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలేంటి? తదితర విషయాలు గురించి తెలుసుకుందాం.





**రోగనిరోధక శక్తికి ఈ కాయగూరలు ...** వర్షాకాలంలో ఆకుకూరలు పండించడానికి నేల అనువుగా ఉండదు. అందుకే వాటికి బదులుగా తీగ జాతికి జాతికి చెందిన సొరకాయ, గుమ్మడి, కాకర, బీరకాయలతో పాటు క్యారట్, చిలగడ దుంప, చేమదుంప.. వంటి దుంప జాతికి చెందిన కాయగూరల్ని ఆహారంగా తీసుకోవాలి. ఇవన్నీ జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేయడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడతాయి.

**గింజలు - చిరుధాన్యాలు ...** వర్షాకాలంలో రాగులు ఎక్కువగా పండుతాయి. కాబట్టి రాగి జావ, రాగి రొట్టె, రాగులతో తయారుచేసుకునే అప్పడాలు కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. అలాగే సామలు, కొర్రలు, వంటి చిరుధాన్యాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఈ క్రమంలో వీటితో ఆయా ప్రాంతాల్లో సంప్రదాయ వంటకాల్ని తయారుచేసుకొని పెరుగు, బటర్‌తో ఆరగించచ్చు. ఇక అన్నం, జొన్నలు, గోధుమలను ఏ సీజన్‌లోనైనా తీసుకోవచ్చు. మొక్కజొన్న కూడా లోకల్‌గా దొరికేవే తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరం.



**పప్పుల్లో పోషకాలెన్నో ! ...** కొంతమంది వర్షాకాలంలో మాంసం, చేపలు తినడానికి ఇష్టపడరు. ఈ క్రమంలో - ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలతో నిండి ఉన్న పప్పు ధాన్యాలు వర్షాకాలంలో ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలన్నీ అందిస్తా. ఇక వీటిలోనూ మొలకెత్తినవి తీసుకుంటే మరీ మంచిది. పప్పులతో తయారుచేసుకునే వంటకాలు, పప్పులన్నీ కలిపి తయారుచేసే సబ్జీ, అప్పడాలు, ఇలా ఎవరి ప్రాంతానికి తగినట్లుగా వారు సరికొత్త వంటకాలు తయారుచేసుకొని తీసుకోవచ్చు. ఇక ఈ సీజన్‌లో ఉలవలు, అలసందలు మరీ మంచివి. ఈ రెండు పప్పు ధాన్యాలు చర్మ ఆరోగ్యానికి, కేశ సంరక్షణకు చాలా ఉత్తమం.

**వాడిన నూనె తిరిగి వాడద్దు !** ఆహారం విషయంలోనూ ఒక్కో కాలానికి ఒక్కో ప్రత్యేకత ఉంటుంది. ఈ క్రమంలో వేసవిలో మామిడి పండ్ల హవా కొనసాగితే.. వర్షాకాలంలో వేడివేడిఆ బజ్జీలు తినాలనిపిస్తుంటుంది. అయితే ఈ క్రమంలో పల్లీ, ఆవ, కొబ్బరి.. నూనెలు వాడచ్చు. అలాగే ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ ఇతర పదార్థాల తయారీకి వాడకూడదు. మనం తీసుకునే ఆహారం లో విటమిన్ 'డి', అత్యవసర కొవ్వు లుండేలా చూసుకోవాలి. ఎందుకంటే అత్యవసర కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయుల్ని క్రమబద్ధీక రించడానికి తోడ్పడతాయి. ❑



# పొట్ట ఉబ్బరం సమస్య..

కొన్నిసార్లు పొట్ట ఉబ్బరం సమస్య చాలా ఇబ్బంది పెడుతుంది. చాలా సమయం నుంచి ఏమీ తినకపోయినా పొట్ట ఉబ్బరంగా ఉంటుంది. కొంతమందిలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది. ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఇలా చేయాలి.

- బొప్పాయి, పైనాపిల్, కివీ వంటి పండ్లు జీర్ణశక్తిని పెంచుతాయి. గ్యాస్ ఉత్పత్తి కావడాన్ని తగ్గిసాయి. ప్రొటీన్లు, స్టార్చ్, కొవ్వు జీర్ణం కావడానికి ఉపయోగతాయి. పైనాపిల్‌లో డైజెస్టివ్ ఎంజైమ్స్ ఉంటాయి. ఒక ప్రొటీన్ జీర్ణయమయ్యేలా చేయడంలో బొప్పాయి చక్కగ ఉపయోగపడుతుంది. అలాగే కివీ పండు పేగుల్లో కదలికలను పెంచుతుంది.
- అరటికాయలో పొటాషియం పాళ్లు ఎక్కువ, పొట్టలో పేరుకుపోయిన సోడియంను బయటకు పంపి ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరగడానికి సహాయపడు తుంది. చిలగడదుంపల్లోనూ పొటాషియం ఎక్కువగా లభిస్తుంది.
- పెరుగు, బ్లాక్ క్యారెట్ జ్యూస్, సౌర్‌క్రాట్ (తురి మిన క్యాబేజీని లాక్టిక్ ఆమ్లంలో పులియబెడతారు) వంటి వాటిలో ప్రొబయోటిక్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి తీసుకుంటే పేగుల్లో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. పొట్ట ఉబ్బరం సమస్య దరిచేరకుండా ఉంటుంది.
- యాపిల్ సిడార్ వెనిగర్ పొట్టలోని ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. పొట్టలో యాసిడ్‌ను బలోపేతం చేస్తుంది.
- వాము, జీలకర్ర పొట్టను శుభ్రం చేస్తాయి. ఇవి జీవక్రియల రేటును మెరుగుపరుస్తాయి. పొట్ట సంబంధ సమస్యల నుంచి ఉపశమనాన్ని అందించడానికి సహాయపడతాయి.



పుదీనా టీ కూడా పొట్ట ఉబ్బరం నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఇది మలబద్ధకం సమస్య దరిచేరకుండా చూస్తుంది. బెర్రీ పండ్లలో ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. అలాగే ఫైబర్ జీర్ణం కావడానికి ఎంజైముల అవసరం ఉండదు. కాబట్టిఎంత శాతం తీసుకుంటామన్నదే ముఖ్యం. ఫైబర్ శాతం మరీ ఎక్కువైన ఉబ్బరం సమస్యకు దారి తీస్తుంది. ఉబ్బరం సమస్యకు పసుపు, అల్లం, నిమ్మరసం చక్కగా పనిచేస్తాయి. వీటిని తీసుకోవడం ద్వారా పొట్ట ఉబ్బరం సమస్య దరిచేకుండా చూసుకోవచ్చు. అలాగే రోజు మూడు నుంచి నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. ఆహారం బాగా నమిలి తినాలి. పంచదార శాతం ఎక్కువగా ఉండే పదార్థాలు, పాల ఉత్పత్తులు, క్యాలీఫ్లవర్, ముల్లంగా, క్యాబేజీ వంటి వాటిని తక్కువగా తీసుకోవాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే పొట్ట ఉబ్బరం సమస్య దరిచేరకుండా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

మెంతిపొడిలో కాసిని నీళ్లు కలిపి మొటిమలు బాధించే చోట రాస్తే త్వరగా తగ్గముఖం పడతాయి. ❑



# పిల్లల భావాలు తెలుసుకోవాలి..

మనం ఎంతసేపూ చెప్పిన మాట వినడం లేదు, సరిగ్గా చదవడంలేదు.. అంటూ పిల్లలు మీద అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆందోళన పడుతుంటామే తప్ప వాళ్ల భావాలెలా ఉన్నాయన్నది ఆలోచించడం లేదు. ఈ ధోరణి మారాలని, చిన్నారుల కోణంలో చూసి వాళ్ల ఇబ్బందులేమిటి, మనం ఎంత వరకూ న్యాయం చేస్తున్నామో ఆలోచించాలంటున్నారు మానసిక నిపుణులు. తల్లిదండ్రుల మీద కొందరు పిల్లల ఫిర్యాదులిలా ఉన్నాయి. ఇవి మీకూ వర్తిస్తాయేమో ఆత్మపరిశీలన చేసుకోండి అని సూచిస్తున్నారు..



- మా అమ్మానాన్న నన్ను అర్థం చేసుకోరు' ఇది చాలా మంది చిన్నారుల మనసులో మాట. భయంతోనో భక్తితోనో కొందరు పెద్దల ముందు బయటపడకపోయినా మిత్రులతో చెప్పుకుని బాధపడుతున్నారు. ఈ లెక్కన మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో అర్థమవుతోంది కదా! పిల్లల ఆలోచన సరిగా లేనందువల్లే పెద్దలు కోప్పడతారన్న మాట నిజమే అయినా బెదిరించీ భయపెట్టీ మార్పు తేవాలనుకోవద్దు. వాళ్ల స్థాయిలోకి వెళ్లి నెమ్మదిగా నచ్చజెప్పండి.
- ఇక వారి రెండో ఫిర్యాదు.. 'మా అమ్మానాన్నలు నా మీద పెత్తనం చేస్తారు. అన్నిటికీ నియంత్రిస్తారు.' వాళ్లెక్కడ తప్పుదారిలో వెళ్తారోననే భయంతోనే పెద్దలు అదుపు చేస్తారనేది మనందరికీ తెలిసిందే. కానీ పిల్లలు అంత అసంతృప్తితో, ఆందోళనతో ఉన్నారని అధ్యయనాలు చెబుతుంటే మనం మారక తప్పదు కదా! నువ్వు ఎంచుకున్న దారిలో ఇన్ని ఆటంకాలుంటాయి, అనర్థాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పుడే మరోవైపు మళ్లకపోతే చేతులు కాలాక పట్టుకున్న చందమౌతుంది. ఆనక నీ ఇష్టం' అని విడమరిచి చెబితే అది నియంత్రణలా కాకుండా సూచనలా ఉంటుంది.
- మూడో ఫిర్యాదు.. 'నా శక్తికి మించి ఆశిస్తారు'. ఇది కచ్చితంగా ఒప్పుకుని తీరాల్సిందే. మనలో చాలామంది పిల్లల స్థాయేంటో, అభిరుచి ఏమిటో తెలుసుకోకుండా తోటి వారితో పోలుస్తూ మొదటి ర్యాంకు తెచ్చుకోవాలనో మరోటో టార్గెట్లు పెట్టడం తెలిసిందే. అది వాళ్ల మెదడుకు ఎంత భారమౌతుందో ఆలోచిస్తే అలాంటి పరిస్థితి కల్పించం.
- నాలుగోది కూడా అలాంటిదే.. 'నువ్వలానే ఉండాలంటూ ఒత్తిడి చేస్తారు'. ఇలా చేస్తే బాగుంటుంది. చేయగలవా అని అడిగితే చిన్నారులు ఒత్తిడికి గురవ్వరు. చేయగలిగితే చేస్తారు. లేదంటే తమకు నచ్చిన మరోదాంట్లో నైపుణ్యం చూపిస్తారు.
- ఐదోది.. 'క్రమశిక్షణ పేరుతో బాధ పెడుతున్నారు'. క్రమశిక్షణ లేకపోతే ఎలా అంటారా? అవధి దాటకుండా చూసుకోండి. చెప్పేది కటువుగా లేకుండా అదెంత అవసరమో అర్థమయ్యేలా చూడండి. ❑

# పట్టుచీరెను ప్రత్యేకంగా..

శుభ కార్యలకు వెళ్లాలన్నా, ప్రత్యేక సందర్భం, పండుగలకైనా ధరించేది పట్టుచీరే. వీటి ఖరీదు వేల నుంచి లక్షల్లోనే ఉంటుంది. నచ్చిన పట్టుచీర కొనుక్కోగానే సరిపోదు. వాటిని జాగ్రత్తగా పరిరక్షిస్తే దశాబ్దాల తరబడి ఉపయోగించు కోవచ్చు అంటున్నారు నిపుణులు. ఇందుకు కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

టీ, కాఫీ, ఐస్‌క్రీం లేదా నూనె మరకలు పడినప్పుడు వెంటనే పట్టుచీరలో ఆ ప్రాంతాన్ని నీటితో శుభ్రపరచడం, వేడినీటిలో లేదా వాషింగ్ మెషిన్‌లో వేయడం లాంటి చేయొద్దు. మరక ఆరాక గోరువెచ్చని నీటిలో మైల్డ్ షాంపూ లేదా బాడీ సోప్ కలిపి అందులో మరక పడిన ప్రాంతం మాత్రం తడిసేలా అయిదు నిమిషాలు నాననివ్వాలి. ఆ తర్వాత బ్రష్‌తో కాకుండా చేతితోనే శుభ్రపరచి నీటిలో ముంచి తీయాలి. చీరను పిండకూడదు. పిండితే ముడతలు ఏర్పడి ఇస్త్రీ చేసినా అవి పోవు. ఉతికిన వెంటనే మొదట మెత్తని వస్త్రంతో కలిపి పట్టుచీరను మృదువుగా రోల్ చేయాలి. నాలుగైదు నిమిషాలకు చీరలోని తడి ఆరిన తర్వాత నీడలో లేదా ఫ్యాన్ గాలిలో ఆరని వ్వాలి. దీంతో మరకలు దూరమవడమే కాకుండా పట్టుచీర ఎప్పటిలా కొత్తదానిలా కనిపిస్తుంది.

దీనిపై మృదువైన కాటన్ వస్త్రం వేసి తక్కువ వేడితో ఇస్త్రీ చేస్తే చాలు.

**మడిచేటప్పుడు...** వార్డ్‌రోబ్‌లో మిగతా చీరలతో కలిపి పట్టుచీరలను ఉంచకూడదు. ప్రత్యేక మస్లిన్ క్లాత్ సంచిలో విడిగా భద్రపరచాలి. వీటికోసం వార్డ్‌రోబ్‌లో ప్రత్యేకంగా అర కేటాయించడం మంచిది. వార్డ్‌బోబ్‌లో స్థలం లేకపోతే మార్కెట్‌లో ప్రత్యేక కవర్లు, డబ్బాలు దొరుకుతున్నాయి. ఒక్కో చీరను ఒక్కో మస్లిన్ క్లాత్ కవర్‌లో ఉంచి, వాటిని ఇందులో భద్రపరిస్తే చాలు. లేకపోతే తెలుపు రంగు కాటన్ తలగడ కవర్లున్నా వాటిలో భద్రపరచుకోవచ్చు.



**హ్యాంగర్‌కు...** పట్టుచీరలను హ్యాంగర్‌కు వేసినప్పుడు నెలలతరబడి అలాగే ఉంచేయ కూడదు. ప్రతి మూడు నెలలకొక సారి తీసి వ్యతిరేకదిశగా మడిచి తిరిగి హ్యాంగర్‌కు వేయాలి. ఇలా చేస్తే చీరలపై శాశ్వతంగా మడతలు ఏర్పడవు. అంతేకాదు, పట్టుచీరను మడిచేటప్పుడు పైట అంచు లోపలకి వచ్చేలా చేయాలి. జరీ అంచుపైకి వచ్చినట్లుగా ఉంటే కొంత కాలానికి జరీ నల్లబడే అవకాశం ఉంద. అలాగే బయటికి వెళ్లి వచ్చిన తర్వాత చీరను నాలుగుమడతలుగా వేసి ఫ్యాన్ గాలిలో ఆరనివ్వాలి. మెత్తని వస్త్రంతో చీరంతా మృదువుగా రుద్ది, రెండుమూడు గంటల తర్వాత వార్డ్‌రోబ్‌లో ఉంచితే చాలు. ❑

# వ్యాస ఘట్టాలు ..



మనం స్నాన ఘట్టాలను గూర్చి విన్నాం. పుష్కరాల సందర్భంలో పుణ్యతీర్థాల్లోని నదుల్లో పుణ్యస్నానాలు చేయటానికి భక్తులకు కొన్ని వసతులను సమకూరుస్తూ నది వెంట అక్కడక్కడ కొన్ని స్థలాలను ఏర్పరుస్తారు. వాటిని స్నాన ఘట్టాలని అంటారు. మరి వ్యాస ఘట్టాలేమిటి? వాటిని గూర్చి పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామి వారు ఇలా చెబుతారు 'వ్యాసుడు భారతం చెబుతూ ఉండగా మేరు శిఖరంపై కూర్చొని తన దంతంతో వినాయకుడు రాస్తూ ఉండేవాడు. వేగంగా శ్లోకాలు చెబుతా, అంతవేగంతో నీవు రాయవలసి ఉంటుందని వినాయకునితో అన్నాడు వ్యాసుడు నేను రాయడం. మొదలుపెడితే నా వేగాన్ని తట్టుకోగలవా అని వినాయకుడు సవాలు విసిరాడు. నీవు చెప్పటం మానేస్తే నేనిక రాయనన్నాడు. వినాయకుడు మానివేస్తే ఇక రాసేవారుండరని, ఏదో యాంత్రికంగా శ్లోకాలు రాయటం కాదు ప్రతి శ్లోకాన్ని అర్థం చేసికొని రాయాలని షరతు విధించాడు వ్యాసుడు. వినాయకుడు అంగీకరించాడు. విశ్రాంతి కావాలనుకున్నప్పుడు ప్రతి వేయి శ్లోకాలకు ఒక క్లిష్టమైన శ్లోకాన్ని చెప్పేవాడు వ్యాసభగవానుడు. దానిని ఆలోచించి మరీ రాయాలి కదా! ఈ లోపుగా కొంత విశ్రాంతి వ్యాసునకు లభించేది. వీటినే వ్యాస ఘట్టాలంటారు. అందొకటి చెబుతా, అని స్వామి వారు నదీ జలం కేశవ నారికేతుః' అను శ్లోకాన్ని చెప్పిదాన్ని. అర్థం చేసుకోవటానికి వినాయకునికే ఎంతో సమయం పట్టిందంటారు. అప్పుడు, వ్యాసుడు తీరిగ్గా విశ్రాంతి తీసుకొని ఉంటాడు. మనకు పుణ్యం రావాలంటే స్నాన ఘట్టాల్లో ఎలా మునకలు వేయాలో, జ్ఞానం కావాలంటే వ్యాస ఘట్టాల్లోని లోతులకు వెళ్లాల్సిందే. సంస్కృత భాషలోని గొప్పతనం తెలియాలన్నా, మన బుద్ధి బాగా వికసించాలన్నా గాయత్రీ మంత్రాన్ని భక్తితో జపించి నట్లే వ్యాస ఘట్టాలను శ్రద్ధతో, శ్రమతో శోధించాల్సిందే. సత్ఫలితాన్ని పొంది తీరుతాం. జపతపాల కన్నా ఎక్కువ ఫలితాన్నే ఇస్తుంది. వ్యాస ఘట్టాల అధ్యయనం.

- రాచమడుగు శ్రీనివాసులు.

ఆధ్యాత్మికం







Available all leading mens fashion brands: BLACKBERRYS, KILLER, PERRI ALLEY, Wrangler, integriti, ARROW, Allen Solly, CLASSIC POLO, PETER ENGLAND, PROLINE, MUFTI, LOUIS PHILIPPE, OXEMBERG, UUVAAM, VERSO, TATTVA, GIZA HOUSE, Arvind, DUKE, Levi's, ROCKSTAR JEANS, PAN AMERICA, WHITE HOUSE, Pepe Jeans, TWILLS, LIVE IN, VAN HEUSEN, Amsteed, U.S. POLO ASSN., INDIAN TERRAIN, SENIOR, VIBRANT, J.HAMPSTEAD, Raymond, LINEN CLUB, DIGJAM








Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.